## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:44 | శుక్రవారం, సెప్టెంబర్ 5, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# టిడిపి వృద్ధురాలని చంపడానికి...!!

## యత్నించినా వైసిపి కిలాడి డాన్...??



- పెద్దపెద్ద ఆఫీసర్ల పేర్లు చెప్పు డం... బడా రాజకీయ నాయకులు పేర్లు చెప్పి బెదిరించడంలో దిట్ట..!
- ప్రజలను రక్షించి, న్యాయం చేయవలసిన రక్షకబటులు..!! ఆ వృద్ధుల కంప్లైంట్ ఎఫ్ఐఆర్ చేయడానికి నాలుగు సంవత్సరాలు పట్టినది..!
- ఈ కిలాడి డాన్ చేతిలో మోసపోయిన వారు... ఇండియాలోనూ, గల్ఫ్ దేశాల్లో.. "పదుల సంఖ్యలో".. బాధ్యులు..!

2లో..

## యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం




అమరావతి: ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సల్ హెల్త్ పాలసీ కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్- ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.
2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు.

2లో..

## కామారెడ్డి జిల్లాలో రేవంత్‌రెడ్డి పర్యటన..

### దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన సీఎం



లింగంపేట: ఇటీవల కురిసి భారీ వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న కామారెడ్డి జిల్లాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్అండ్‌బీ వంతెనను పరిశీలించారు.
వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు.




# యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు.

**కొత్తగా 10 వైద్య కళాశాలలకు ఆమోదం**

మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# వినాయక నిమజ్జనం వేళ.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్: వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7న ఉదయం 10గంటల వరకు హైదరాబాద్‌లో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరగనుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నగరవాసులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుంది. సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయి. టప్పచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్‌లోకి మాత్రమే అనుమతి ఉంటుంది. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తారు.

సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయి. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశ్శిఫా ప్రాంతాలలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ ప్రాంతాలలో ఆంక్షలు అమలులో ఉంటాయి. లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లలో వాహనాలను అనుమతించరు. నార్త్ జోన్: పాట్నీ, పరడైజ్, రాణిగంజ్ ప్రాంతాలలో ట్రాఫిక్ మళ్లిస్తారు.

నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. నిమజ్జనం పూర్తయిన తర్వాత లారీలు నగరంలోకి రాకుండా ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే అనుమతిస్తారు. సెప్టెంబర్ 6, ఉదయం 8 నుంచి సెప్టెంబర్ 7, రాత్రి 11 వరకు నగరంలోకి లారీల ప్రవేశం ఉండదు. రద్దీ సమయంలో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే ఆర్టీసీ బస్సులను అనుమతిస్తారు. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మాత్రమే దారి మళ్లిస్తారు. ఎంజే మార్కెట్, ఖైరతాబాద్, అబిడ్స్, లిబర్టీ, రాణిగంజ్, తెలుగు తల్లి చౌరస్తా, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా జంక్షన్లను దాటకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలి. విమానాశ్రయానికి వెళ్లేవారు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లేవారు బేగంపేట - పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవాలి. ప్రభుత్వం నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ఏర్పాటు చేసింది. హెల్ప్‌లైన్ నంబర్లు: ఏవైనా సహాయం లేదా సమాచారం కోసం ప్రజలు 040-27852482, 8712660600, 9010203626 నంబర్లను సంప్రదించవచ్చు.

# ప్రజలే జగన్‌కు ప్రతిపక్షహోదా ఇవ్వలేదు: ప్రత్తిపాటి



అమరావతి: 'జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే' అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు.

# టిడిపి వృద్ధురాలని చంపడానికి...!! యత్నించినా వైసిపి కిలాడి డాన్...??

మొదటిపేజీ తరువాయి

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 3 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు మండలంలో న్యూ కృష్ణ నగర్ చెందిన రుద్రరాజు బలరామరాజు భార్య సుజాతమ్మ... వీరి ఇరువురు.. "వైసిపి లేడీ డాన్".. అయినటువంటి చింతా మధురవాణి భర్త చింతా రామ సుబ్బారెడ్డి వీరి ఇరువురి చేతల్లో మోసగింపబడి, న్యాయం కోసం విజయవాడ మంత్రి నారా లోకేష్ ఆఫీస్ నందు ఆశ్రయించగా వారు భరోసా ఇచ్చి రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగినది. అయినను ఈ వృద్ధ దంపతులు కు న్యాయం జరగలేదంటూ.. వాస్తవాలను దాచి పెడుతూ... చింతా మదురువానితో జతచేరి రక్షకబటులు నాకు అన్యాయం చేస్తున్నారంటూ...?? పూర్తి ఎవిడెన్స్ తో 2018 నుండి 03/9/2025 వరకు నాకు అన్యాయమే జరిగింది.. న్యాయం జరగలేదు... అంటూ రుద్రరాజు బలరాం రాజు భార్య సుజాతమ్మ చెప్పుకొస్తున్నారు.. అంతేకాక ఈ మధ్యన రుద్రరాజు రాజు సుజాతమును వారి ఇంటి వద్ద రోడ్డుపై నిలబడి ఉంటే ఆ చిన్న రోడ్ లో స్పీడ్ తో వచ్చి కారుతో చంపబోయారని రైల్వే కోడూర్ రక్షక బట్టలకు తెలియజేసిన ఇప్పటివరకు ఆ కారు వివరాలు గాని, సిసి ఫుట్రేజ్ లో చెక్ చేయడం కాని జరగలేదు. అంటూ కుమిలి కుమిలి ఏడుస్తూ చెప్పుకొచ్చారు.. మాకు రాత్రిపూట నిద్ర కూడా రాకుండా ఆలోచనలోనే పడిపోయాము ఇక మాకు సావే శరణ్యం అని కన్నీరు మున్నీరై ఏడుస్తూ ఉండగా మంత్రి నారా లోకేష్ కడప జిల్లా సికె దిన్నె కు వస్తున్నాడని తెలిసింది.. మరలా కడప, కమలాపురం, సికె దిన్నె కార్యకర్తల మీటింగ్ లో మేము 2/09/2025న కలిసి పూర్తి ఎవిడెన్స్ తొ లోకేష్ గారికి ఇవ్వడం జరిగినది వారు మా బాధను విని మీకు నేను న్యాయం చేస్తాను అంటూ మీరు పడిన బాధను వీళ్లు ఇచ్చిన ఫైలు చదివి 15 నిమిషాల సేపు వీరు వైసిపి గవర్నమెంట్ లో మోసపోయినటువంటి వివరాలను "వైసీపీ లేడీ డాన్" అమాయకులును మోసపుచ్చి డబ్బులు కొట్టేయడం, అంతేకాక కొన్ని బ్యాంకులు, ప్రైవేటు కంపెనీలను( శ్రీరామ చిట్స్) వారిని చింత మధురవాణి చేతుల్లో పెట్టుకుని.. తెలుగుదేశం కార్యకర్తలని చోటామోటా నాయకులని ఇబ్బంది పడిన విషయము అక్కడికి వచ్చిన కార్యకర్తలకు తెలియ జేయడం జరిగినది. అంటూ వివరించడం జరిగినది... మీటింగ్ కు వచ్చిన వారు మేము పడిన ఇబ్బందిని చూసి మా ఇద్దరినీ పలకరించి ఇంత అన్యాయం జరిగిందా అంటూ బాధపడుతూ మాకు ధైర్యాన్ని చెప్పి మీకు న్యాయం జరుగుతుంది, మీకు నారా లోకేష్ సారు స్పందించడం జరిగినది.. మీకు న్యాయం జరుగుతుంది.. అని ధైర్యాన్ని ఇవ్వడం జరిగినది అంటూ ఈ వృద్ధ దంపతులు చెప్పుకు వచ్చారు వీరికి నారా లోకేష్ మీరు ఈ ఆరు సం,, పడిన ఇబ్బంది, జరిగిన అన్యాయం చెల్లించిపోయి మీకు న్యాయం చేస్తానంటూ భరోసా ఇవ్వడం జరిగింది.. అంటూ చెప్పుకొచ్చారు ఈ విషయం ఆ నోట ఈ నోట నియోజకవర్గ ప్రజలకు తెలిసిన వెంటనే సుజాతమ్మ కి ఫోన్ చేసి నీకు న్యాయం జరుగుతుంది అని రైల్వే కోడూర్ ప్రజలు ధైర్యం చెప్పడం జరిగినది అంటూ చెప్పుకొచ్చారు..

మరో శీర్షికలో చింత మధురవాణి.. (వైసీపీ లేడీ డాన్)... వలన ఏ విధంగా మోసపోయారో... ఉద్యోగాల పేరుతో... ఎక్స్పోర్ట్ అండ్ ఇంపోర్ట్ పేరుతో... కోడూరు టు ముంబై టు గల్ఫ్ కంట్రీస్ కి.. పంపుతానని ఏ విధంగా మోసగిచ్చిందో పిన్నుటు పిన్ ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.. మీ జనసముద్రం న్యూస్..!

## ప్రభుత్వం పారదర్శకంగా యూరియా పంపిణీ.

రాష్ట్రవ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త అవాస్తవమని, విజిలెన్స్, రెవెన్యూ



అధికారుల నిరంతర నిఘా వల్ల బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో ఇతర రాష్ట్రాల కంటే ఏపీకి అధిక యూరియా కేటాయింపులు జరిగాయని తెలిపారు.

అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, తొలి విడతగా ఇప్పటికే రూ. 7 వేల రూపాయలు జమ చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం లబ్ధి పొందని అర్హుల కోసం గ్రీవెన్స్ మోడ్యూల్ ను అందుబాటులో ఉంచగా, దాని ద్వారా 36,722 మంది అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ-కేవైసీ, ఎన్పీసీఐ యాక్టివేషన్ లేని కారణంగా లబ్ధి పొందలేని 47,161 మందికి సెప్టెంబర్ 4న మొదటి విడత లబ్ధి రూ. 5000/- రూపాయల చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేయడం జరిగిందని అచ్చెన్నాయుడు తెలిపారు.

# పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం..

తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ , దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం.అందజేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని ఈ ప్రోగ్రాంను పరిశీలించి.. మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు.

2. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారు. %ాజుజ్యూజుజ% డేటా ప్రకారం.. 56.33 శాతం మంది వెనుకబడిన తరగతుల నుంచి, 17.43 శాతం మంది షెడ్యూల్డ్ కులాల నుంచి, 10.45 శాతం మంది షెడ్యూల్డ్ తెగల నుంచి ఉన్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

3. చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు %ాజ, ్రా, దీజ%, మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయి. కానీ ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయి. సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని.. భట్టి కేంద్రమంత్రికి తెలియజేశారు.

4. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించింది. దీంట్లో భాగంగా.. 105 అత్యాధునిక, సాంకేతికత-ఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో స్కూల్‌లో 5నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయి. తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను



అందిస్తాయని.. భట్టి విక్రమార్క వివరించారు.

5.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మోడల్ కేవలం కొత్త భవనాల గురించి కాదు.. ఇది బహుళ విభాగ అభ్యాసం, %ూ×%- ఆధారిత తరగతి గదులు, %ాజువీ%, ప్రయోగశాలలు, బలమైన పోషకాహార సేవలు, క్రీడలు, కళలు, సురక్షితమైన సౌకర్యాలను అందివ్వనుంది. ప్రతి క్యాంపస్ సిబ్బంది నివాసాలు, ఆరోగ్య యూనిట్లు, కౌన్సెలింగ్ సేవలు, సౌర విద్యుత్తు, వాటర్ రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వంటి వ్యవస్థలు ఈ స్కూళ్లలో ఉంటాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణలోని పేద పిల్లల కోసం ప్రపంచ స్థాయి అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశ సమగ్ర, సమాన విద్యకు అనుగుణంగా ఉంటుందని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క వివరించారు.

6. ఈ సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30,000 కోట్లు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21,000 కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేశాం. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

7. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోంది. ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని.. భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే.. మానవవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

8. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయపడుతోందని భావిస్తున్నాం. ఈ పెట్టుబడి పెట్టడం వలన ప్రారంభ వ్యయం కంటే.. అనేక రెట్లు ఎక్కువ సామాజిక, ఆర్థిక రాబడి లభిస్తుందన్నారు. పిల్లలు, యువతను అభ్యాసం, నైపుణ్యాలు, ఆరోగ్యంలో బలమైన పునాదులతో సన్నద్ధం చేయడం ద్వారా.. సామాజికంగా సమగ్రమైన పౌరుల తరాన్ని సృష్టిస్తుంది. ఇది భారతదేశ జనాభా డివిడెండ్‌కు నేరుగా దోహదపడుతుందన్నారు.

9. ఈ కార్యక్రమం పిల్లలు, యువతలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద పెట్టుబడిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం మద్దతుతో ఈ పాఠశాలలు జాతీయ నమూనాగా మారుతాయని గట్టిగా విశ్వసిస్తున్నాము. ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు.

10.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం.. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం ఈ అంశాలను పరిశీలించి.. సానుకూల నిర్ణయం తీసుకోవాలని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు.

అంతేకాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని

లోన్ రిస్ట్రక్చరింగ్ చేయాలని,రాష్ట్రంలో విస్తరంగా పామాయిల్ సాగు ఎక్కువగా ఉన్నందునని పామ్ ఆయిల్ పై విధించే సుంకం తగ్గించడం వలన రైతులు నష్టపోతున్నారని సుంకాన్ని పెంచాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ధర్మశాల ని మాడ్రాన్ ధర్మశాల గా మారుస్తా

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్5**

భువనగిరి పట్టణం లోని స్థానికధర్మశాలచరితాత్మకమైనటువంటి మహాలక్ష్మి ధర్మశాల 1962లో ఇక్కడి వ్యాపారస్తుల సహకారంతోటి ఈ ధర్మ శాల ను నిర్మించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆనాడు హైదరాబాద్ స్టేట్ ప్రాంతంలో ఒక భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఆనాడు రైతులు విద్యార్థులు రైలు మార్గం గుండా వచ్చేటువంటి ప్రయాణికులకు ఈ ధర్మశాల ఒక మూడు దశాబ్దాలు నాలుగు దశాబ్దాలుగా వెలుగొంది నటువంటి మహాలక్ష్మి ధర్మశాల స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పడి ధర్మశాలను అధర్మశాలగా మార్చేసినటువంటి నాటి ప్రభుత్వం నేడు ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఈ ప్రాంతంలోని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో ఇక్కడున్నటువంటి గంజి వ్యాపారస్తులు యొక్క సహకారంతోటి మోడల్ ధర్మశాల గా మార్చి ధర్మశాల పూర్తిస్థాయిలో నిర్మాణం చేపిచ్చి ఇక్కడ ఆనాటి స్మృతులను పునర్వాదం తెచ్చి భువనగిరి పట్టణంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు ఆనాడు ఏరకంగానైతే ఆధ్యాత్మిక



ధార్మిక శుభకార్యాల కోసం ఈ ధర్మశాలను వినియోగించరు అదేవిధంగా సుదీర్ఘ ప్రాంతాలను కూడా అందుబాటులో తెచ్చి భువనగిరి పట్టణానికే ఒక వన్నె తెచ్చే విధంగా ఈ ధర్మశాల నిర్మాణం చేపిస్తాం రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని మరియు దేవా దయ శాఖ మంత్రి కొండ సురేఖ గారిని కలిసి కచ్చితంగా నిధులు తెచ్చి ఈ ధర్మశాలను పూర్తిస్థాయిలో



నిర్మాణం చేయించే బాధ్యత నాది అని మన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచి కంటి కృష్ణమూర్తి రైస్ మిల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పాస్పూనూరి నాగభూషణం వార్తక సంఘ అధ్యక్షులు హనీస్ చిస్తీ ధర్మ కర్తలో బిలీదే ఆనంద్. సంతోష్. జులురు కృష్ణ మూర్తి. రంగ పద్మ. అధ్యక్షులు రాష్ట్ర పరిశీలకు కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ పొత్నాక్ ప్రమోద్ కుమార్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ . మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు రంగా కృష్ణ. కూర వెంకటేష్. పోతంశెట్టి వెంకటేశ్వర్లు. రచమల్ల రమేష్. ననం కృష్ణ పిట్టల బాలరాజు పెంట ప్రవీణ్, శివ కుమార్,అశోక్, ప్రేమ్,కొండల్ రెడ్డి,తదితరులు పాల్గున్నారు.

# రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేస్తాం

● ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్5**

**కరీంనగర్ జిల్లా గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల సహకార సంఘం వద్ద యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతుల వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సరిపడా యూరియా సరఫరా చేసి ఇబ్బంది లేకుండా చూస్తామని రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గం లోని రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ఆందోళనకు గురి కావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. గంగాధర మండలం కురిక్యాల వద్ద యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులను చూసిన ఎమ్మెల్యే కారు దిగి రైతుల వద్దకు వెళ్లారు. రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు, సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని సరిపడా యూరియాను ఇబ్బందులేకుండా సరఫరా చేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. సహకార సంఘం నిర్వాహకులతో మాట్లాడి సొసైటీకి వచ్చిన యూరియా, రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# వినాయక భక్తి భజన మండలి

● భరత్ నగర్ లో విఘ్నేశ్వరుని వద్ద అన్నదానం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణంలో శ్రీ వినాయక భక్త భజన మండలి భారత్ నగర్ లో విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలతో వారిని ఘనంగా సన్మానించారు . అనంతరం అన్న ప్రసన్న వితరణ కార్యక్రమం విచ్చేసిన అన్న ప్రసన్న దాత వంగపల్లి గ్రామం మాజీ సర్పంచ్ వంగపల్లి శ్రీ చంద్ర గాని నిరోష్ జాంగిర్ గౌడ్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక భక్త భజన మండలి కార్యకర్తలు గంగరాజు సూర్య ప్రకాష్, చల్ల గురుగుల రఘుబాబు, రత్నపురం బలరాం ,బిస్కుంట్ల సత్యనారాయణ ,మాదాస్ వినోద్, మాటూరి శ్రీనివాస్, గంగరాజు ప్రసన్నకుమార్, భాషటి సతీష్, గంగరాజు రామ్ సాయి ,దుగ్యాల రవి ,గద్ద నితిన్, సాదినేని యశ్వంత్ ,భాశేట్టి వినయ్. పి రమేష్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ...

● హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్ లో గల స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణములకు అధిపతి అయిన గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , టిపిసిసి కార్యదర్శి తంగేళ్లపల్లి రవికుమార్ , తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం , యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మార్తా వెంకటేషం లు హాజరై గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ జెయింట్ కలెక్టర్లకు సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంజ్ మార్కెట్ యార్డ్ లో గల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాగణపతి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణపయ్యను కోరుకున్నట్లు తెలిపారు. అయితే గత 1978 అంటే 48 దశాబ్దాలకు పైగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తుల కోసం మార్కెట్ యార్డ్ గంజ్ ఏరియాలో మహా ఘనపయ్యను ప్రతిష్టించి హోమాలు , యజ్ఞాలు , అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇలా అనేక రకాల భగవంతుని కార్యాలు ఆనాటి రంగం పెద్ద మనుషుల ఆశీస్సులతో నేటి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా బోనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలలో ఆధ్యాత్మికతతో కూడిన భక్తి భావనను పెంపొందించినట్లు స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. వినాయక చవితి రోజు గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించిన రోజు నుండి మొదలుకొని నిమజ్జన శోభాయాత్ర వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరపడం , ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను చేపట్టాలని సంఘం సభ్యులతోపాటు భువనగిరి పట్టణంలో కొలువుదీరి ఉన్న గణపయ్య మండపాల నిర్వహకులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు పసుపునూరి మనోహర్ , జూలూరి కిరణ్ , ఎడవెల్లి నవీన్ కుమార్ , మంచి కంటి రవికుమార్ , కూరెళ్ళ విశ్వం , మంచ్యాల రమేష్ , బాదం వెంకటేశ్వర్లు , బెలిదే ఆనంద్ , ఇమ్మిడి నరేష్ , లెంకలపల్లి శ్రీధర్ , పత్తి హరిశంకర్ , రాజశేఖర్ , ఉదయ్ కుమార్ , వెంకటయ్య , డోగిపర్తి ఓం ప్రకాష్ , గంజ్ ఏరియా వ్యాపారస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు. తెలిపారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

● భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రాసాల కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా వారి వైద్యం కోసం రూ 3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయలను వారికి అందించడం జరిగింది. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని వారు కూడా మెరుగైన వైద్య సేవలు పొందాలని ప్రైవేటు ఆసుపత్రిలో లాగా వైద్యం చేయించుకోవాలని ఎవరు కూడా ఇబ్బందులకు గురి కావద్దని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, రాసాల నవీన్, రాసాల అలివేల పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత తీర్చాలని బీఆర్ఎస్ డిమాండ్.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

అమనగల్ లో యూరియా కొరత తీర్చాలని రైతులకు సరిపడా యూరియా ఇచ్చి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆమనగల్ పట్టణంలో బైక్ ర్యాలీ. నిర్వహించి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎన్నికల ముందు రైతులకు అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు. రైతులపై. పగపెంచుకుంటున్నాయని ప్రభుత్వాన్ని పత్య నాయక్ హెచ్చరించారు.. అదేవిధంగా ఈ ప్రాంత నుంచి నేను జాతీయ నాయకుడు అని చెప్పుకునే నాయకులు జరిగిన



అభివృద్ధి పనులన్నీ నేను తెచ్చిన అని చెప్పుకునే నాయకుడు ఈ ప్రాంతంలో యూరియా రాక రైతులు ఇబ్బంది పడుతుంటే కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేయొచ్చు కదా అని పత్య నాయక్ అన్నారు. ఇప్పటికైనా పగలకు పట్టింపులకు పోకుండా కేంద్రంతో మాట్లాడి యూరియా తెప్పించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్ మాజీ వార్డు మెంబర్ సాయిలు, ఏనుముల రమేష్, మహేష్ నేత, వరికుప్పల గణేష్,నాగిళ్ళ జగన్, పంతు నాయక్,,సోమ్లా నాయక్, శ్రీకాంత్ నాయక్, ఉమ్లా నాయక్, మహేష్, దేవేందర్, గణేష్ నాయక్, కృష్ణవేణి,లలిత, ఓం, శివ, విమలమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# దివ్య బాల విద్యాలయం గురుపూజోత్సవ వేడుకలు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



స్థానిక దివ్య బాల విద్యాలయం బోనగిరి జిల్లా యాదాద్రి భువనగిరి నందు స్వపరిపాలన మరియు గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ ఫాదర్ కాటరాజులు హాజరైన నేటి విద్యార్థులు రేపటి సమాజానికి ఉత్తమమైన పౌరులుగా క్రమశిక్షణ అవసరమని చెప్పారు కరస్పాండెంట్ చిన్నప్ప గారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తరగతి గదిలోని టీచర్లపై ఆధారపడుతుందని అన్నారు ప్రిన్సిపల్ సౌజన్య గారు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఉపాధ్యాయులలో ఉపాధ్యాయ వృత్తి ఎన్నో సవాళ్లతో కూడినదనే విషయం తెలుస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా హాజరైన వందనా భాయ్ డి ఈ ఓ గా తనుశ్రీ ఎంఈఓ గా దీపక్ రెడ్డి ఫాదర్గా ఆంటోనీ కరస్పాండెంట్ గా వసంత్ ప్రిన్సిపల్ గా అశ్విత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గా నిర్వహించడం జరిగింది

# ఘనంగా ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు.

**జనసముద్రం న్యూస్05 సెప్టెంబర్ 2025**

**ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్కతుర్తిలో మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ అధ్యక్షత ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులు అరవింద దండేపల్లి, మాధవి, కేశవపూర్ ఎస్ సీ కాలనీ, సధానందం గోపాల్ పూర్, శ్రీదేవి, చింతలపల్లి, శ్రీధర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండేపల్లి,టీ.రాముడు పీ.డి ఎల్కతుర్తి ఉపాధ్యాయులు అందరిని యం ఈ ఓ. చదువుల సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, దుర్గా భవాని, ఎల్. మనోహర్ నాయక్, ఉపాధ్యాయులు అందరిని పూల దండలు శాలువాలు, షిల్డ్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాధికారి సీ. హె. హె చ్ సత్యనారాయణ ఉత్తమ ఉపాధ్యాయులు గా




అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు అందరికి అభినందనలు తెలుపుచు గురువుల గొప్పదనం గురించి వివరిస్తూ నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని,మంచి క్వాలిటీ విద్య అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రామకృష్ణ, తిరుపతి,ఆర్.కె.వెంకటేశ్వర్లు, రాజు,మట్టెల వెంకటయ్య, తిరుపతి రెడ్డి, హరవర్ధన్ రెడ్డి, చంద్ర ప్రకాష్, శ్రీనివాస్,రాజు, రవికుమార్,సుమన్,యం ఆర్ సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు కూతుర్ని కాల్చి చంపిన తండ్రి

**వెల్దండ,సెప్టెంబర్,05(జనసముద్రం న్యూస్)**

గత నాలుగు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా యార్రగొండపాలెం మండలం పెద్ద బోయపల్లి గ్రామానికి చెందిన గుత్త వెంకటేశ్వర్లు,గుత్త మోక్షిత (8), రఘు వర్షిని (6), శివధర్మ(4) అదృశ్యమైన సంఘటన లో బుధవారం తండ్రి





వెంకటేశ్వర్లు మృత దేహం లభ్యం కాగా ఇద్దరు చిన్నారుల మృత దేహాలు శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన ఉప్పునుంతల మండలంలోని సూర్య తండ సమీపంలో ఇద్దరు చిన్నారుల వర్షిణి (6), శివ ధర్మ (4)మృతదేహాలు లభ్యం. వారిని పెట్రోల్ పోసి కాల్చిన తండ్రి గుత్తా వెంకటేశ్వర్లు, మరొక చిన్నారి మృతదేహం కోసం చుట్టుపక్కల గ్రామాలలో పోలీసుల గాలింపు

# ముక్కెర సతీష్‌కు సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బాధ్యత ఎమ్మెల్యే కవ్వంపల్లి శుభాకాంక్షలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 04**

యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా ముక్కెర సతీష్ ని నియమించడాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సోషల్ మీడియా ఈ రోజుల్లో ప్రజల జీవితానికి అద్దం. పార్టీ ఆలోచనలు, అభివృద్ధి పథకాలు,నాయకుల కృషి, ప్రజల సమస్యలపై పోరాటం వంటి అంశాలను వేగంగా ప్రజల్లోకి చేరుస్తుంది. ఈ బాధ్యతను చేపట్టిన సతీష్ పార్టీ బలోపేతం, యువత ఆకర్షణ, గ్రామాల నుండి పట్టణాల వరకు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేరవేయడంలో



కీలక పాత్ర పోషిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది అని. సోషల్ మీడియా వ్యవస్థ ప్రతి కార్యకర్తకు ఒక శక్తివంతమైన ఆయుధం. ఈ కొత్త బృందం పార్టీ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలపరిచే దిశలో కృషి చేస్తుందని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బృందానికి పూర్తి సహకారం అందిస్తారని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మానకొండూర్ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, జిల్లా జనరల్ సెక్రటరీ తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, చలిగంటి సంపత్, చలిగంటి ఓదెలు, రేమిడి శ్రీనివాస్, బుర్ర శ్రీధర్, మాతంగి సహదేవ్,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోర్ పెళ్లి వెంకటరమణ సహా కాంగ్రెస్ నాయకులు, యువత కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర( సాయి ప్రభాత్ నగర్ ) హుజూర్నగర్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ ఈరోజు 21వ వార్డు లో సాయి గణేష్ ఉత్సవం కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణములకు అధిపతి అయిన గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మేళ తాళా తో ఘనంగా సాయి ప్రభాత్ నగర్ నుండి వినాయకుడిని ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గజ్జి ప్రభాకర్ దోసపాటి నరసింహమూర్తి శోభారాణి విజయలక్ష్మి అఖిల రాంబాబు హేమ వాణి కామిశెట్టి స్వామి కళావతి సింగం సైదులు పద్మ సయ్యద్ హుస్సేన్ బి ఎల్లావుల రావులమ్మ కటికం వెంకటేష్ నాగమణి గజ్జి శ్రీధర్ రాగిణి వెంకటరెడ్డి సదాలక్ష్మి ఎల్లావుల మమత సాత్విక దేశ బోయిన శ్రీదేవి స్వాతి జీవన్ సైనా సైదా పురం మనోగ్య ఎల్లావుల లింగరాజు పవన్ ఆకుల షరీన్



# ఎస్ ఆర్ ఎఫ్ గురుబ్రహ్మ అవార్డ్ కు ఎంపికైన విజ్ఞాన్ 'కోటేశ్వర్'

**జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 04:**



ఎస్ఆర్ఎఫ్ బి శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల ఉత్తమ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ లను ఎంపిక చేయగా హుజురాబాద్ నుండి స్థానిక విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ గురుబ్రహ్మ అవార్డ్ కు ఎంపికైనట్లు అవార్డ్ కమిటి అద్యక్షులు తుమ్మ అమరేష్ తెలిపారు. కాగా రాష్ట్ర అద్యక్షులు తుమ్మ అమరేష్ అధ్వర్యంలో హైద్రాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ లో నిర్వహించిన అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి లోక్ సత్తా మాజీ అద్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా విజ్ఞాన్ కోటేశ్వర్ యాదవ్ కు గురుబ్రహ్మ అవార్డ్ మెమంటో తో పాటు గా గణిత ఉపాధ్యాయుడు కె. రమేశ్ కుమార్ కు చుక్క రామయ్య గణిత పురస్కార్ అవార్డ్ మెమంటో ప్రధానం చేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అమూల్యమైన సమయాన్ని కేటాయించి అవార్డ్స్ ఇచ్చిన జయప్రకాశ్ నారాయణకి మరియు ఎంపిక చేసిన తుమ్మ అమరేష్ కు కోటేశ్వర్ దన్యవాదాలు తెలిపారు. అవార్డ్స్ రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఖమ్మం జిల్లా తెలంగాణ మధిర మండలం ప్రెస్ క్లబ్

- రిజిస్టర్. 12 బి330/6/3/

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 04,**



మధిరలో జర్నలిజం విలువలను కాపాడుతూ జర్నలిస్టుల హక్కులను పరిరక్షించడానికి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు వచ్చిన సందర్భంలో ఈ రోజు ఉదయం 11 గంటలకు శ్రీనిధి డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ప్రధాన పత్రికలు, ప్రధాన ఛానల్లకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రిజిస్టర్ ప్రెస్ క్లబ్‌కు నూతన కమిటీని ఏర్పాటు చేసి, జర్నలిస్టుల సమస్యలు, వృత్తి నైతికత, భవిష్యత్ దిశలపై చర్చలు జరిపారు. ప్రెస్ క్లబ్ అనేది కేవలం జర్నలిస్టుల సమూహం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా శక్తికి ప్రతీకగా నిలుస్తుందని, పత్రికలు, ఛానల్ల ద్వారా సత్యాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులు ఒకే వేదికపై కలసి వారి హక్కులు, బాధ్యతలు, విలువలను కాపాడే కృషి చేసే ప్రాధాన్య కేంద్రం అని ప్రసంగకులు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో జర్నలిజం వృత్తి గౌరవం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, రాజకీయ మరియు ఆర్థిక ఒత్తిడులు జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేస్తున్నాయి. సత్యం కంటే సెన్సేషన్‌కి ప్రాధాన్యం పెరగడంతో ప్రజలు మీడియాలో విశ్వాసం కోల్పోతున్నారని, ఈ నేపథ్యంలో జర్నలిజం విలువలు అంటే నిజాయితీ, పారదర్శకత, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక బాధ్యత, సత్యప్రచారం, నిష్పాక్షికత వంటి అంశాలు మరుగున పడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ విలువలు తిరిగి పునరుద్ధరించకపోతే సమాజంలో మీడియా పట్ల గౌరవం తగ్గిపోతుందని, జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు వచ్చి వృత్తి నైతికతను నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే జర్నలిస్టుల వేతనాలు, భద్రత, ఆరోగ్య బీమా వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరపడం, యువ జర్నలిస్టులకు ఆధునిక జర్నలిజం పద్ధతులు నేర్పే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, మధిర ప్రజలకు సంబంధించిన సమస్యలను వెలుగులోకి తేవడం, జర్నలిస్టుల హక్కులను కాపాడడం వంటి అంశాలపై నూతన కమిటీ కృషి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని నిర్వహణ కమిటీ స్పష్టం చేసింది. ప్రజల తరపున ప్రభుత్వాన్ని, అధికారులను జవాబుదారులుగా నిలిపే శక్తి జర్నలిస్టులకుందని, కానీ ఈ శక్తి సరైన మార్గంలో వాడబడకపోతే సమాజానికి నష్టం కలిగిస్తుందని ప్రసంగకులు వివరించారు. ఈ సమావేశం జర్నలిస్టులకు తమ బాధ్యతలను గుర్తు చేసే వేదికగా నిలిచిందని, ఒకే వేదికపై సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను కనుగొని ప్రజాస్వామ్యానికి రక్షణగా నిలవడం ఈ కమిటీ ముఖ్య ధ్యేయమని స్పష్టం చేశారు. అంతే కాకుండా ప్రతీ ఒక్క జర్నలిస్ట్ ఒకరు పై ఒకరు విమర్శలు చేసుకోకుండా ఒకరు రాసిన వార్త ను ఇంకొకరు వక్రీకరించి రాయకుండా చూసుకోవాలన్నారు విలేకరులు అందరూ ఐక్యత కలిగి ఉండాలని సూచించారు, ఈ రోజు జరిగిన ఈ సమావేశం మధిరలో జర్నలిజం చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపుగా నిలిచిందని, జర్నలిస్టులు కేవలం వార్తలు రాయడమే కాకుండా ప్రజల హక్కులను కాపాడే పోరాట యోధులుగా మారి సత్యప్రచారం ద్వారా సమాజాన్ని మార్చే శక్తిగా నిలవాలని పిలుపునిస్తూ సమావేశాన్ని ముగించారు. నూతన కార్యవర్గం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులుగా మక్కెన నాగేశ్వరరావు (హెచ్ఎంటీవీ) గౌరవ సలహాదారులుగా అట్లూరి సాంబిరెడ్డి (సాక్షి) మిరియాల శ్రీనివాసరావు (ఎన్ టివి) కొంగర మురళి (ఆంధ్రజ్యోతి) దనిశెట్టి శ్రీనివాసరావు (వెలుగు) సాదు విజయ్( డయిల్ న్యూస్ ఎడిటర్) కిలార్ కిషోర్ (టీవీ9) రావిరాల శశి కుమార్ (ఆంధ్రప్రభ) మువ్వ మురళి (ఆంధ్రజ్యోతి) ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పాగి బాలస్వామి (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా చేకూరి వినోద్ (సాక్షి టీవీ) కోశాధికారిగా పల్లపోతు ప్రసాద్ (ఉదయం) ఉపాధ్యక్షులు గూగులోత్ మురళి (10టీవీ) రావూరి కృష్ణ ప్రసాద్ (విజన్ ఆంధ్ర) కర్లపూడి వాసు (99 టీవీ) సుంకర సీతారాములు (సూర్య) సర్వనేని అనిల్ (టీవీ5) సహాయ కార్యదర్శిలుగా బిక్కి లక్ష్మణ్ (స్వతంత్ర టీవీ), తెల్లాల రాజు (టీ న్యూస్) కంచపోగు గణేష్ (ఏబీఎన్) వేములకొండ రాము (మెట్రో) దుబాసి రాజేష్ (జర్నలిస్ట్ టీవీ) ప్రచార కార్యదర్శులుగా చల్లా శ్రీనివాసరెడ్డి (ఉషోదయం) తలారి రమేష్ (నిఘా) పబ్బతి జగదీష్ (మన తెలంగాణ రూరల్) పసుపులేటి శ్రీనివాసరావు (ప్రజాపాలన) కటికల శ్యామ్ (ప్రజా దర్బార్) వేముల నవీన్ (తెలుగు ప్రభ) కె. కిషోర్ (బిగ్ టీవీ) ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా యరమల శ్రీనివాస్ రెడ్డి (ప్రజా ధ్వని జిల్లా స్టాఫ్ రిపోర్టర్) దేవిశెట్టి కృష్ణ (సూర్య రూరల్) కొంగల విజయ్ (వీవీ9) కోట రాకేష్ (డయిల్ న్యూస్) వివిధ పత్రికలు,ఛానల్స్ కు చెందిన జర్నలిస్టులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గణనాధునికి కుంకుమ పూజలు ఘనంగా చేశారు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 5**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో గణనాధునికి మహిళలు కుంకుమ పూజలు చేసి గణనాదునిదగ్గర అన్నదాన కార్యక్రమం చేశారు గణపతి పూజకు అంగరంగ వైభవంగా చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షుడు ఊడుగుల యాదగిరి ఊడుగుల శివ సాయి ఊడుగుల నర్సింలు ఊడుగుల బాబు ఊడుగుల నిఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు గ్రామాలలో ఫుడ్ ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈరోజు తనిఖీలు నిర్వహించడం జరిగింది, ప్రస్తుతం గణేష్ నవరాత్రి ఉత్సవాలు నడుస్తున్న నేపథ్యంలో లడ్డూలు, పులిహోర ప్రసాదాలు, నాణ్యతను పరిశీలించారు, గణేష్ ఉత్సవ కమిటీలు ప్రసాదాలు పులిహోరాలు తయారు చేయు సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సంబంధిత నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది, తద్వారా భక్తులు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉంటారని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.ధర్మేందర్ సూచించారు, డోర్నకల్, కురవి, గార్ల, బయ్యారం, కేసముద్రం, గూడూరు మహబూబాబాద్ మండలాలలో పర్యటించి సూచించడం జరిగిందని అన్నారు, జిల్లాలో ఏదైనా హోటల్స్, బేకరీస్, స్వీట్ షాప్స్, రెస్టారెంట్స్, కిరాణా షాప్, తదితర షాపులలో ఏదైనా కల్తీ జరిగినట్లయితే తమ దృష్టికి తేవాల్సిందిగా ఫుడ్ ఇన్స్పెక్టర్, వి.ధర్మేందర్, (9000284353 ) ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరని కోరారు.

# గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

మహబూబాబాద్ జిల్లా, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్,మధుసూదన రాజు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ లతో కలిసి జిల్లాకు కేటాయించిన గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, నిర్వహించారు, జిల్లాలోని (180) క్లస్టర్లకు గాను జిల్లాకు (163) మంది గ్రామ పరిపాలన అధికారులను కేటాయించడం జరిగిందని, అందులో స్థానిక అభ్యర్థులు (151) కాగా ఇతర జిల్లా నుండి (12 ) మందినీ కేటాయించారని,



వారికి పూర్తి అవగాహన కల్పించి ప్రభుత్వ సూచనలు,నిబంధనల మేరకు ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు పరిశీలించి, వారి నుండి ఆప్షన్స్ ఫారాలను స్వీకరించడం జరిగిందన్నారు, వీరికి రేపు అనగా (సెప్టెంబర్ 5, శుక్రవారం) ముఖ్యమంత్రి చేతుల ద్వారా ఉత్తర్వుల ఆర్డరు అందజేయడం జరుగుతుందని, అందుకుగాను జిల్లా అభ్యర్థుల కోసం ఉదయం 6 గంటలకు



కలెక్టర్ కార్యాలయ నుండి మూడు ప్రత్యేక బస్సుల ద్వారా అభ్యర్థులను తరలించడం జరుగుతుందని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, తెలిపారు, ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవ రెడ్డి, సిబ్బంది సునీల్ కుమార్, ఖయ్యూం, గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని రాయరావుపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు లింగబాయి రాములు షుగర్ వ్యాధితో బాధపడుతూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్ళగా, ఆసుపత్రిలో అతని కాలు తొలగించడం జరిగింది.విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ గురువారం రోజున రాములుని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గత 20 సంవత్సరాలుగా రాములు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికునిగా గ్రామానికి సేవలు అందించడం జరుగుతున్నదని,త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రొంపి నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులలు అందజేసిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం మండలంలో పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఈరోజు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారు బాధితులు ఎమ్మెల్యే ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని దాని ద్వారా ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. అనంతరం బాధితులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కి, బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు..



## మధ్యవర్తిత్వం అద్భుతమైన పరిష్కార వేదిక సద్వినియోగపరచుకోండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 4



మహబూబాబాద్ జిల్లా సుప్రీంకోర్టు వారి ఆదేశాల ప్రకారం 90 రోజుల మీడియేషన్ జూలై ఒకటవ తారీకు నుండి సెప్టెంబర్ 30 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో మీడియేషన్ ప్రాముఖ్యతను తెలియజేసే బోర్డును ఏర్పాటు చేసి ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతుల్లో మధ్యవర్తిత్వం ఒకటని, %వావ%.89 సివిల్ ప్రొసీజర్ కోడ్ యొక్క నిబంధనల ప్రకారం, పార్టీలు మధ్యవర్తుల సహాయంతో రాజీ మార్గంలో వారి కేసులను పరిష్కరించవచ్చని అన్నారు. మధ్యవర్తుల పాత్ర గురించి వివరిస్తూ పరిష్కారం యొక్క అవకాశాలను అన్వేషించి మరియు పరిష్కారం యొక్క లాభాల గురించి తెలియజేయడం, పార్టీలకు మార్గనిర్దేశం చేయడం మరియు సహాయం చేయడం అని అన్నారు. మధ్యవర్తులు వివాదాన్ని పరిష్కరించే విషయంలో నిర్ణయం తీసుకోరు. కాని వారు పార్టీలకు మార్గనిర్దేశం చేస్తారు, తద్వారా పార్టీలు స్వయంగా పరిష్కార నిబంధనలకు అంగీకరించే విదంగా చేస్తారని మధ్యవర్తిత్వం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అర్వపల్లి కృష్ణ తేజ్, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్ మరియు సభ్యులు, మధ్యవర్తులుగా శిక్షణ పొందిన 8 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ లో గల గణపతులను దర్శించుకున్న

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5



124 డివిజన్ ఆల్విన్ కాలనీలో గల పలు గణేష్ మండపాలను శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిజెర్ నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక భక్తి బృందం వారిచే నిర్వహింపబడిన కూచిపూడి ప్రదర్శనను వారు తిలకించారు. ప్రదర్శించిన కళాకారులకు బహుమతి ప్రధానం చేశారు. తులసి వనం అపార్ట్మెంట్స్ లో జరిగిన గణేష్ ఉత్సవాలకు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సందర్భంగా అసోసియేషన్ కమిటీ సభ్యులు, గణేష్ కమిటీ సభ్యులు, పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, రఘునాథ్ రెడ్డి, సంజీవరెడ్డి, రాజన్, బాష్పాక యాదగిరి, రెహమాన్, శివ, శ్రీనివాస్ గౌడ్, వరలక్ష్మి, లహరి, గాయత్రి, మరియు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరులను కన్న తల్లి గోపగోని కొమురమ్మ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 4



ప్రజాయుద్ధ యోధులు గోపగోని ఐలన్న, గోపగోని కుమారస్వామి ల మాతృమూర్తి గోపగోని కొమురమ్మ (92) గురువారం రోజు ఉదయం స్వగ్రామమైన హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి లో వృద్ధాప్యంతో తుది శ్వాస విడిచారు. తుమ్మనపల్లి గ్రామానికి చెందిన గోపగోని కొమురయ్య-కొమురమ్మ దంపతుల సంతానం ఐదుగురు కుమారులు గోపగోని లింగయ్య,ఐలయ్య,కుమార స్వామి,రాజమౌళి,సమ్మయ్య,కుమార్తె పద్మ. వీరమాత కొమురమ్మ భర్త కొమురయ్య గతంలోనే మరణించగా వీరి కుమారుల్లో ఒకరు పీపుల్స్ వార్ పార్టీ ఉత్తర తెలంగాణ రీజనల్ కార్యదర్శిగా పనిచేస్తున్న క్రమంలో 1988 లో కిడ్నాప్ కు గురై ఇంతవరకు ఆచూకి లేకుండా పోయాడు. ఈ కిడ్నాప్ వ్యవహారం అప్పటి నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిపోయింది. మరో కుమారుడు గోపగోని కుమారస్వామి అలియాస్ రవన్న కూడా అంతకు ముందే 1979 లో గూడూరు కేంద్రంగా పల్లె కనుకన్న నాయకత్వంలో ఏర్పడిన మొట్టమొదటి దళంలో దళసభ్యునిగా పనిచేస్తూ గ్రెనేడ్ పేలిన ప్రమాదంలో చనిపోయాడు. పెద్దకుమారుడు గోపగోని లింగన్న ఇప్పటికి సామాజిక ఉద్యమాల్లో కొనసాగుతూ తన భాగస్వామ్యాన్ని అందిస్తున్నారు. గోపగోని లింగన్నకు, రాజమౌళికి,సమ్మయ్య కు,చెల్లె పద్మతో పాటు వారి కుటుంబ సభ్యులందరికి పలువురు సామాజిక,ప్రజా సంఘాలు, జేఏసీ నాయకులు సంతాపం తెలియజేశారు

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్



భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన రాసాల కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా వారి వైద్యం కోసం రూ 3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయలను వారికి అందించడం జరిగింది. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని,వారు కూడా మెరుగైన వైద్య సేవలు పొందాలని ప్రైవేటు ఆసుపత్రిలో లాగా వైద్యం చేయించుకోవాలని,ఎవరు కూడా ఇబ్బందులకు గురి కావద్దని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు,రాసాల నవీన్,రాసాల అలివేల తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఐ ఐటీకి అర్హత సాధించిన విద్యార్థిని నీ ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05



ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా జన్నారం పునకల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జన్నారంలో 2024-25 సం..లో 558 మార్కులతో పాఠశాల ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత ఉత్తీర్ణత సాధించి ట్రిపుల్ ఐ టిలో సాధించిన జునుగురు వనిత లక్ష్మణ్ ప్రథమపుత్రిక జునుగురు శ్రీ నిధి ని సిద్ధి వినాయక గణేష్ మండలి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు ప్రభుత్వ పాఠశాలలోని విద్యను చులకన చేస్తున్న సమాజానికి ఈ అమ్మాయి పొనకల్ గ్రామంలో ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి లోకి వెల్తున్నాయని ప్రభుత్వ విద్య పై చులకన భావం వదలాలి పేదవారు సైతం ప్రైవేటు విద్య పై వ్యామోహం తో ఏట ఒక విద్యార్థి కి లక్ష పై మాటే నష్టం జరుగుతున్నా శ్రమకోర్చి ప్రతి కుటుంబము రెండు లక్షల రూపాయలు చొప్పున అప్పులు చేసి అప్పులపాలవుతున్న కుటుంబాలెన్నో ఉన్నాయి పేదరికం పోవాలంటే ప్రజలు ప్రభుత్వ విద్యను ఆదరించినట్లయితే ప్రతి పేద కుటుంబం ప్రశాంతంగా పస్తులుండనవసరం లేకుండా మూడుపూటల భోజనంతో హాయిగా జీవంచగలరు కాబట్టి ప్రభుత్వ విద్యపై వివక్ష తగదని ప్రభుత్వ పాఠశాలలో రాజీలేని విజ్ఞానం ఉన్నదని నిరూపించి పలువురికి ఆదర్శంగా నిలిచిన జునుగురు శ్రీ నిధి ని చూసి అందరు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జాడి లావణ్య పాత రాజమణి పాత బాలరాజు తాళ్లపెల్లి గంగాధర్ మద్రిపెల్లి శేఖర్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎంఎల్ఏ భూక్యా మురళీ నాయక్ దంపతులకు స్వాగతం పలుకుతూ నేరేడు మొక్కను బహుకరించిన

- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న......

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వడ్డెర కాలని సెంటర్లో పద్మం ప్రవీణ్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ దంపతులకు స్వాగతం పలుకుతూ వారికి నేరేడు మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.......అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదాని తెలియజేస్తూ అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తూ మొక్కలు కూడా ఇస్తున్నానాని అన్నారు. మన భారత దేశాన్ని జంబూ ద్వీపం అని పిలిచేవారని జంబూ అంటే నేరేడు చెట్టు అని తెలిపారు అందుకే మళ్ళీ మన భారత దేశంలో నేరేడు చెట్లు ఎక్కువగా నాటుదమని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీను.లక్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- తెల్ల రేషన్ కార్డు దారులకు 14 రకాల నిత్యవసర సరుకులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలి
- అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలి.
- సెప్టెంబర్ 12 న ఛలో తహశీల్దార్ కార్యాలయం సి పి ఎం డిమాండ్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 05



ఖానాపూర్ నియోజకవర్గం లోని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ - సుందరయ్య కాలనీలో సిపిఎం పార్టీ బృందం ఈ రోజు పర్యటన. సుందరయ్య కాలనీలోని అర్హులైన పేదలకు ఒక్కరికి కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదు. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లల్లో ఉంటూ కూలి చేస్తూ జీవిస్తున్నావాళ్ళు ప్రభుత్వాలకు,అధికారులకు కన్పించడం లేదా? అధికారులు ఇండ్లున్నవాళ్ళకే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు. కామ్రేడ్ కనికరపు అశోక్ సిపిఎం మండల కార్యదర్శి మాట్లాడుతూ జన్నారం మండలంలో (సి పి ఎం) నాయకులు ఏ గ్రామం వెళ్ళిన పేదలు తమకు అర్హత ఉన్న ఇండ్లు రాలేదని చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వం, అధికారులు ఎవ్వరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు. అదేవిధంగా ఉపాధి కరువై పనులు దొరకక పెరిగిన ధరలకు అనుగుణంగా నిత్యవసర సరుకులు కొనే డబ్బులు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు ప్రతి జిల్లా రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి. అర్హులైన వారికి వృద్ధాప్య వికాసంతో వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా రూ:4000/లు రూ:6000/ ల రూపాయల పెన్షన్ ఇవ్వాలి. ఈనెల 12 వ తేదీన తాసిల్దార్ కార్యాలయం ముందు నిరుపేదలు,ఇండ్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని ధర్నా చెయ్యడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మగ్గిడి జయ,దాసండ్ల రాజన్న, మండల నాయకులు, బొమ్మిడి తిరుమల,బొమ్మిడి లక్ష్మి తదితరలు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, కుంకుమ పూజలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 4



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలోని విశ్వకర్మ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



**తుమ్మనపల్లి లో...**

హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గల అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన "మహా అన్నదాన"కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించిన కరీంనగర్ సిపి

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్4



హుజూరాబాద్ పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన కరీంనగర్ సిపి శ్రీ గౌస్ అలాం అనంతరం నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించారు, ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ జి, హుజురాబాద్ టౌన్ కరుణాకర్, హుజూరాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ,జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ ,జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ,ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ,మెడికల్ ఆఫీసర్ జరీనా,ఇరిగేషన్ ఏ ఈ కీర్తి పాల్గొన్నారు

## గణనాథుడికి భారత అథ్లెట్ నందిని ప్రత్యేక పూజలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్



కాప్రా ఏఎస్ రావునగర్ డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కాప్రా డివిజన్ చంద్రపురి కాలనీలో నివాసముంటున్న భారత క్రీడాకారిణి నందిని అగసర తన నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో క్రీడల్లో నందిని అగసర మరింత రాణిస్తూ మరిన్ని పథకాలు కైవసం చేసుకుంటూ ప్రపంచ స్థాయిలో భారత్ పేరును నిలబెట్టాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, జవహర్ నగర్ సబ్ ఇన్ స్పెక్టర్ సాయిలు, స్థానిక నాయకులు సుశీల్ కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అనిల్ జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేసిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్



యాదాద్రి భువనగిరి జిల్లా టియుడబ్ల్యూజేహెచ్ 143 జిల్లా అధ్యక్షులు టీవీ5 రిపోర్టర్ జూకంటి అనిల్ జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన జనతా టీవీ రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. వారి వెంట టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్,సామాజిక కార్యకర్త కొటారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి:

● **ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 05**

ఖానాపూర్ నియోజకవర్గంలోని అటవీ ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.గురువారం ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలసి తిర్యాణి మండలంలో పర్యటించరు.పెంబి మండలం అటవీ ప్రాంతాల్లో గుమేన ఎంగ్లాపూర్,రాంనగర్ యాపాలగూడ మరియు ఉట్నూర్ మండలం నర్సాపూర్ జే,వంకతుమ్మ గ్రామాల్ల ప్రజలు అనేక శతాబ్దాల నుండి రోడ్లు వంతెనలు లేకపోవడం మరో వైపు కవల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కావడం తో పూర్తిస్థాయి అనుమతులు లభించకపోవడం తో ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అందుకని తాత్కాలిక ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేయాలనే ఆలోచన తో పంచాయత్ రాజ్ శాఖ అధికారులు,అటవీ అధికారులతో కలిసి ఆసిఫాబాద్ నియోజకవర్గంలోనీ తీర్యాని మండలం,గాడెలపల్లి గ్రామపంచాయితీ లోని అటవీ ప్రాంతంలో వాగు మీద తాత్కాలికంగా నిర్మించిన ఐరన్ బ్రిడ్జి ను





అధికారులతో కలసి పరిశీలించారు.ఇలాంటి తాత్కాలిక ఐరన్ బ్రిడ్జి లను ఖానాపూర్ నియోజకవర్గంలో కూడా అటవీ ప్రాంతంలో గ్రామాలలో ఏర్పాటు చేస్తే ప్రజలు ఇలాంటి సమస్యనే ఎదుర్కొరు అని,త్వరలోనే సమస్య కు పరిష్కారంగా ఇలాంటి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అందుకు సంబంధిత అటవీ శాఖ అనుమతులు,నిర్మాణ పనులకు అవసరమయ్యే ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను కోరారు.అదేవిధంగా కరెంట్ లేక మిదేచింత,రగిదుబ్బ,ధర్మాజీపేట గ్రామాలు ఇంకా చీకటిలో ఉన్నాయని అలాంటి గ్రామాలలో కరెంట్ తిర్యని అటవీ ప్రాంతం లో ఉండే కరెంట్ లైన్ లాగా ఇకడ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం కోసం విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు వీలైనంత త్వరగా అటవీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి మేలు జరిగేలా చేస్తామని అన్నారు. ఈ పర్యటనలో ఉట్నూర్ పంచాయతీ రాజ్ శాఖ డి ఇ పవార్ రమేష్ ,ఏఈ పంచాయతీ రాజ్ బిర్సాయిపేట్ ఎఫ్ ఆర్ ఓ అరుణ , పెంబి ఎఫ్ ఆర్ ఓ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్ ,గోపాల్ ,తిర్యాణి అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమర్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో రేపు జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ఇబ్బంది పడుతున్నారు మంచినీళ్లు

**తేదీ 4 సెప్టెంబర్ జన సముద్రం న్యూస్ క్రైమ్ రిపోర్ట్ ఇంచార్జ్ సయ్యద్ ఖజ పాషా**



సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లాలో మంచినీళ్లు బాగా లేవు పబ్లిక్ ఇబ్బంది పడుతున్నారు చిన్న పెద్ద లోగాలు వస్తున్నాయి అన్న రోగాలు వస్తున్నాయి మిషన్ భగీరథ నీళ్లు ఉన్నట్లు వాటర్ లైన్లు ఏసి పబ్లిక్ ఇబ్బంది పెడుతున్నారు మంచి నీళ్ల బాగాలేవు కాంట్రాక్టర్లకు వందల కోట్లు ఇచ్చారు కానీ ఫలితం లేదు . పాతపాటలకే కలసి తెచ్చుకున్నారు మంచినీళ్ల కెమికల్ ఏసి మురికి నీళ్ల తాగే నీళ్లలో ఇలా చేస్తే బాగుంటదా ప్రజలు చానా ఇబ్బంది పడుతున్నారు అన్న లోకాలు వస్తున్నాయి ఎవరైనా చనిపోతే బాధ్యత ఎవరు అధిక లో పబ్లిక్ కొలుతున్నడు దయచేసి నాకు మంచి నీళు ॥ పబ్లిక్ కి మంచినీళ్లు కావాలి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు ఈసాలైనా పట్టించుకోని కోరుతున్నారు ప్రజలందరూ

# పాత లెక్కలు తేల్చాకే ఎన్నికలు నిర్వహించాలి

● **పేద ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులకు బిల్లుల తో సహా పైసా పైసా లెక్క చెప్పాలి ం అహ్మద్ గుడా రెండు పడకల లబ్ధిదారులు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04**

మల్కాజిగిరి:-మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, అహ్మద్ గూడ రెండు పడకల లబ్ధిదారులు గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు మాట్లాడుతూ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్ల పేరిట అధికారులు హడావిడి చేయటం పై అభ్యంతరం తెలిపారు.



గత సంవత్సరం కాలం నుండి 41 బ్లాక్ లలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కమిటీల ద్వారా దాదాపు ఒక్కొక్క బ్లాక్లో ఆరు లక్షల నుండి 8 లక్షల రూపాయలు మెయింటెనెన్స్ పేరిట వసూలు చేసి సదరు డబ్బులకు అన్ని బ్లాక్ లలో లెక్కలు అప్పజెప్పి , ఆయా బ్లాకుల్లో లెక్కలు సరిగా ఉన్నాయని ఎన్వోసీ తీసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు నూతనంగా జరగబోయే ఎలక్షన్లలో పాల్గొనాలని హెచ్చరించారు. అంతేగాని పాత లెక్కలు తేల్చకుండా ఎలక్షన్స్ కి పోవడం సరికాదని, అధికారులు ఒకటికి రెండుసార్లు సదరు విషయంపై ఆలోచన చేసి ఎలక్షన్లను వాయిదా వేయాలని కోరారు. లబ్ధిదారులు నర్సింగ్, సందీప్, పెంటన్న, రాజు, కుమార్ ,మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్ రెండు పడకల హౌసింగ్ ను సందర్శించినప్పుడు 16 అంశాలను లబ్ధిదారులు ప్రతిపాదించినప్పుడు వాటిల్లో ఏది నెరవేర్చకుండా కేవలం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలక్షన్లు ఒక్కటే పరిగినిలోకి తీసుకోవడం ఏందని ప్రశ్నించారు. కొన్ని బ్లాక్లలో సెల్లార్ లోకి నీళ్లు చేరి లిఫ్ట్ పనిచేయడం లేదని, తొమ్మిదవ అంతస్తుల్లో పగుళ్ళ ఏర్పడి ఫ్లాట్ లోని సామాన్లన్నీ పాడైపోతున్నాయని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇన్ని సమస్యలు తీర్చకుండా, గతంలో వసూలు చేసిన డబ్బులకు లెక్కలు తేల్చకుండా ఎలక్షన్లో ఏంటని, ఇలాంటి ఎలక్షన్లు జరిగితే ప్రజలకు ఏ మొరుగుతుందని అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్..

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 05**



మెట్టుపల్లి పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ. సంబరాలు జరుపుకున్నారు.

# వినాయకుడికి 51 ప్రసాదాలతో నైవేద్యం..

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 05**




మెట్పల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక మండపం లో వినాయకుడికి 51 ప్రసాదాలతో భక్తులు నైవేద్యం సమర్పించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి.సాయంకాల వేళ గణపయ్యకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక కార్యనిర్వహణ కమిటి సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్ విడుదల చేసిన జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఐపిఎస్

**మహబూబాబాద్ జిల్లా , ప్రతినిధి జన సముద్రం న్యూస్ (సెప్టెంబర్ 4 )**

మహబూబాబాద్ పట్టణం లోని నిజాం చెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేక ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా






తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు . నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బందోబస్తులో భాగంగా డి.ఎస్.పి -01, సి ఐ -04, ఎస్ ఐ -13, ఏ ఎస్ ఐ / హెచ్ సి హెడ్ కానిస్టేబుల్ -10, పోలీస్ -41, డబ్ల్యూహెచ్ సి/డబ్ల్యూ పి సి-13 , స్పెషల్ పార్టీ 18 సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలియపరచారు.ఎస్పీ వెంట మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, టౌన్ ఎస్ఐ ప్రశాంత్ బాబు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ దేవస్థానంలో హుండీ లెక్కింపు

● **ఐదు నెలలకు 7.41 లక్షలు**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్**



కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల విరాళాలుగా సమర్పించిన హుండీలు శుక్రవారం లెక్కించబడ్డాయి. దవాదాయ శాఖ పరిశీలకులు కే.మోహన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపులో మొత్తం ఐదు నెలల కాలానికి గాను రూ.7,41,193/- ఆదాయం వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. లెక్కింపు ప్రక్రియలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ ఉప్పల యాదగిరి రెడ్డి, పల్లె సురేందర్ రెడ్డి, పల్లె శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఈవో మఠం వీరేశం,పోలీసు అధికారులు,సేవా సమితి సభ్యులు,స్థానిక భక్తులు,ఆలయ అర్చక సిబ్బంది పాల్గొని పారదర్శకంగా లెక్కింపు పర్యవేక్షించారు.భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివస్తూ స్వామివారి కృపతో తమ కోరికలు నెరవేరాలని హుండీలలో విరాళాలు సమర్పిస్తున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ఎస్.ఆర్.కె.వి. ఆలేరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.04) జనసముద్రం న్యూస్ ఆలేరు:-**

డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం రోజున శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని అన్నారు.మన భారతీయ సంస్కృతిలో ఆచార్యులకు అత్యంత ప్రాధాన్యత




ఇవ్వబడిందని,ఆచార్యులే జాతికి దిశా నిర్దేశాలు చేయగలరని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ఆచార్యుల మార్గదర్శనంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆచార్యులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్,ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్,గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ,కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత,వంగపల్లి శ్వేత,పిడిశెట్టి భవాని, వేముల భవాని, వి.స్వాతి, ఎం.మౌనిక, ఆర్. పద్మలత, యెలగందుల మమత విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కరీంనగర్ సీపి గౌస్ ఆలం

● **అధికారులు సమన్వయంతో పని చేయాలి**

● **ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా చూడాలి**



● **ప్రశాంతంగా గణేషుల నిమజనం జరగాలి**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి మండల కేంద్రంలో నవోదయ స్కూల్ ఎదురుగా గల ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని నిన్నటి రోజున కరీంనగర్ సీపీ గౌస్ ఆలం గారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతు.. నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు ఒకరికొకరు సమన్వయంతో పని చేస్తూ వినాయక నిమజ్జనంలు ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ గారి వెంట చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, మరియూ ఇతర శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసిన పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

రాష్ట్రం వ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో అధ్యాపకులు, పాఠశాలలో ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న కోరారు.

గత మంగళవారం కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..

ప్రభుత్వ విద్యా రంగం బాగుపడాలంటే ముందుగా ఆయా విద్యాలయాల్లో వున్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. 10 సంవత్సరాలుగా ఏ ఒక్క అధ్యాపకుల పోస్టుల భర్తీకి సంబంధించిన ఒక్క నోటిఫికేషన్ కూడా పాలక ప్రభుత్వాలు విడుదల చేయలేదని, కంటితుడుపు చర్యగా అప్పుడప్పుడు అతి తక్కువ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారని మండిపడ్డారు.

రాష్ట్రంలోని అన్ని విద్యాలయాల్లో కూడా కాంట్రాక్ట్ పద్ధతిన అర్హతలేని వారితో వారితో భోదనలు చేస్తున్నారని,దీని వలన ప్రభుత్వ విద్యాలయాల్లో సరైన విద్య లేకపోవడం వలన ప్రయివేట్ వారిదే ఆధిపత్యం అయిందాన్నారు.

ఇక విశ్వవిద్యాలయాల్లో

అధ్యాపాకుల పోస్టుల భర్తీ లేకపోవడం వలన పరిశోధనలు లేక చాలా అద్వాన్న పరిస్థితి నెలకొంది అన్నారు. ఇక డిగ్రీ,ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలలు కూడా పరిస్థితి అంతే అన్నారు.

ఈ కళాశాలల్లో నాణ్యమైన విద్యలేక ప్రభుత్వ విద్య దిగజారిపోయిందన్నారు. అదే విదంగా డిఎస్సి నోటిఫికేషన్ లో పాఠశాలల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ల పోస్టులు లేవన్నారు.వాటిని తక్షణమే భర్తీ చేయాలని కోరారు.

# రేషన్ తీసుకోవాలంటే నాలుగు కిలోమీటర్లు వెళ్లాల్సిందేనా..??

## ఆర్డీవో మేడం గారు నాలుగు కిలోమీటర్ల వెళ్లి రేషన్ తీసుకోలేకపోతున్నాం..!! మాకు అందుబాటులో ఉండే తట్టు చూడండి..!!

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 4 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామం ప్రజలు మరియు గుంతకల్లు రైల్వే డి ఆర్ సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ భావన .. మర్యాద పూర్వకంగా కలిసి, ఓబులవారిపల్లె మండలం మంగంపేట కాపుపల్లి, హరిజనవాడ అరుంధతివాడ, అగ్రహారం రేషన్ బియ్యం పంపిణీ కొరకు వినతి పత్రం అందజేసిన గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట సచివాలయం నుండి కాపు పల్లి, అగ్రహారం, హరిజనవాడ, అరుంధతి వాడలకు సుమారు నాలుగు కిలోమీటర్లు ఉన్నందువలన మరియు అదే గ్రామంలో బియ్యం పంపిణీ చేసేలా



అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. అంతేకాకుండా మంగంపేటలో డేంజర్ జాన్ ఆర్ అండ్ ఆర్ ఫైవ్ లో ఉన్నందువలన , కొత్తగా రావాల్సిన నష్టపరిహారాలను , పెండింగ్ పరిహారాలను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, కౌలూరి రఘురాంరెడ్డి, కౌలూరి చిన్నికృష్ణారెడ్డి, మడగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





# రాజ్ మా సబ్సిడీ నీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 4**

అల్లూరి జిల్లా, హుకుంపేట కూటమి ప్రభుత్వం రైతులకు 90 శాతం సబ్సిడీ తో అందిస్తున్న రాజ్ మా విత్తనాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు, గురువారం మఠం పంచాయతీ సచివాలయం వద్ద బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు తో కలిసి ఆమె రాజ్ మా విత్తనాలను గిరిజన రైతులకు పంపిణి చేశారు, కూటమి ప్రభుత్వం గిరిజన రైతులకు సకాలంలో విత్తనాలు అందజేస్తూ రైతు బాంధవులు గా నిలిచిందన్నారు, అనంతరం కేంద్రంలోని నరేంద్ర మోదీ గారి శారద్యం లో, మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆది కర్మ యోగి అభియాన్" పథకం లో భాగంగా హుకుంపేట మండలం నుంచి మఠం గ్రామం ఎన్నికైనందున ప్రజల తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తో కలిసి గ్రామం లోని సమస్యలు పరిశీలించి నమోదు చేసుకుని సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు, ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అల్లంగి సంజీవ్ రావు,వార్డు సభ్యులు సింహ చలం నాయుడు,పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ వసంత కుమారి, పిసా కమిటీ సభ్యులు అల్లంగి నారాయణ, మఠం రాంబాబు నాయుడు,సచివాలయం సిబ్బంది ఏప్రైమ్, దివ్య, ఉషారాణి, మనిషా,వీఆర్పీ బాలయ్య పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిని చేరిన లక్కిరెడ్డిపల్లె గుడ్లవారిపల్లె వినాయకులు

## లక్కిరెడ్డిపల్లె లడ్డు ను 51000 కి దక్కించుకున్న పసుపులేటి ఏడుకొండలు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వద్ద వినాయక లడ్డు వేలం పాటలో పసుపులేటి ఏడుకొండలు 51000 పాడి దక్కించుకున్నారు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రతిరోజు అన్నదానంరాత్రిసమయాలలోహరికథాకాలక్షేపాలను ఏర్పాటుచేసిభక్తాదులందరకికనువిందుచేసినటువంటి వినాయక స్వామి 9వ రోజు గంగమ్మ ఒడిని చేరాడు లక్కిరెడ్డిపల్లె పురవీధులంద స్వామిని ఊరేగింపుగా చేసి బాణసంచా కాలుస్తూ చెక్కభజనలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటి దగ్గర టెంకాయ కొట్టి స్వామికి పూల హారాలు వేస్తూ దారి పొడవునా నీరు పోస్తూ స్వామికి వీడ్కోలు పలికారు గుడ్లవారిపల్లె స్వామి లడ్డు 2016, సామల నరసింహారెడ్డి దక్కించుకున్నాడు చెరుకులు 6016, ప్రకాష్ దక్కించుకున్నారు కలశం 8016 వేలంలో పాడి జయరాం రెడ్డి దక్కించుకున్నారు గుడ్లవారిపల్లె వినాయక స్వామిని చాందిని బండి కట్టి వినాయక స్వామి భక్తులకు కనుల పండగ కనిపించాడు డీజే దునులతో ఆర్కెస్ట్రాల్నా ఏర్పరచుకుని స్వామిని లక్కిరెడ్డిపల్లె పురవీధుల నుండి ఊరేగింపుగా దొరల చెరువు దగ్గరికి చేరుకుని గంగమ్మ ఒడిని చేరాడు

ఈ కార్యక్రమంలో టైపిస్ట్ రమణ గురుస్వామి, నాగేంద్ర,శ్రీకాంత్,సామలనరసింహారెడ్డి, పసుపులేటి ఏడుకొండలు,మల్లికార్జున్ నాయుడు, గోపాల్ నాయుడు,,జయరాం రెడ్డి ఊరి ప్రజలు, వినాయక భక్తులు,

# మాచర్ల రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో

## నేషనల్ బిల్డర్ అవార్డ్స్ ప్రధానోత్సవం

**జనసముద్రంన్యూస్,మాచర్ల, సెప్టెంబర్ 04:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయులు వీర్నాల కొండలు, షేక్ అలీంబి, ముళ్ళపూడి వెంకట సుబ్బారావు, అందుగుల రాజీవ్ రత్నకుమారి లకు నేషనల్ బిల్డర్ అవార్డుల బహుకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల ప్రసాద్, కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, మరియు రోటరీ క్లబ్ కోశాధికారి యనమదల వెంకట్రామయ్య, జేవీకెఎస్ ప్రసాద్ కన్వీనర్ గా ప్రత్యేక బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్ వలి,సిద్ధం రాజు,రామ్మూర్తి,శంకర్ సత్యనారాయణ, ఎస్.నరసింహారావు, చెరుకూరి నరసింహారావు, నాగార్జున రెడ్డి, పంతంగి నరసింహారావు, పంతంగి రామారావుమొదలగువారుపాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు.





# విఘ్నాలు తొలగాలి.. విజయాలు అందాలి

## చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్

**వెల్దండ,సెప్టెంబర్,04(జనసముద్రం న్యూస్)**

విగ్నేశ్వరుడి దయవల్ల విద్యార్థులకు ఉన్న విఘ్నాలు తొలగిపోయి చదువు నేర్చుకుని పరీక్షలలో విజయాలు పొందెలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గురువారం రాఘుయిపల్లి చైతన్య హై స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కరస్పాండెంట్ దశరథం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం కరస్పాండెంట్ దశరథం గౌడ్, ప్రిన్సిపల్ భీమమ్మ మాట్లాడుతూ ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ,లింగం, మహేష్,మల్లేష్,లలిత,ప్రవళిక,గీత, ఫాతిమా, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి: పూనెం ప్రతాప్



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 04:**

లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చడం చట్టవిరుద్ధమని, వారిని తొలగించాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. వెంకటాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ నాయకులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాపురావుపై అనుచితవ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. 1950లో మద్రాసు రాష్ట్రంలో సుగాలీలు మాత్రమే ఎస్టీలుగా ఉన్నారని, లంబాడీలు లేరని పూనెం చెప్పారు. 1976లో జీవో 149 ద్వారా లంబాడీలను ఎస్టీలుగా చేర్చినా, పార్లమెంటు అనుమతి లేదని ఆరోపించారు. 1971లో ఆదివాసులు 2.85 లక్షలు, లంబాడీలు 1.32 లక్షలుగా ఉండగా, 2021 నాటికి లంబాడీలు 40 లక్షలకు పెరిగారని, ఇది వలసల వల్లనేనని అన్నారు. సోయం బాపురావు, తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టులో కేసు వేసి లంబాడీల తొలగింపునకు ప్రయత్నిస్తున్నారని, అక్రమ రిజర్వేషన్‌లను అడ్డుకుంటామని పూనెం హెచ్చరించారు.

# న్యూస్ పేపర్ బాయ్ సేవలకు వాసవి వాగ్దేవి క్లబ్ సన్మానం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 04**

భగత్‌నగర్ లోని అధ్యక్షురాలి నివాసంలో న్యూస్ పేపర్ బాయ్ ను వాసవి వాగ్దేవి క్లబ్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ, ప్రధాన కార్యదర్శి ఓజ్జల రాజమణి జ్ఞాపిక అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ –ప్రజలకు ఉదయం తొలి అవసరమే సమాచారాన్ని అందించే న్యూస్ పేపర్ బాయ్ లు సమాజంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామాలను ఇంటింటికి చేరవేయడంలో వారి పాత్ర అమూల్యం అని ప్రశంసించారు.కార్యక్రమంలో పత్రిక డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్, స్థానికులు పాల్గొని న్యూస్ పేపర్ బాయ్ కృషిని అభినందించారు.



# తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ

## అవార్డు 2025 - 26 కి యువ రాజారెడ్డి ఎంపిక



**జనసముద్రంన్యూస్: బిక్కవోలు, సెప్టెంబర్:04**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి కి సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ గురువులను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు పాఠశాలలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ క్రమశిక్షణయుతంగా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ ఉత్తమ సేవకు ఆయనకు పాఠశాల విద్యాశాఖ ద్వారా ఈ అవార్డు వరించిందని తెలిపారు,రాజమండ్రిలో ఆనం కళా కేంద్రం నందు సెప్టెంబర్ 5న ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అవార్డుకి ఎంపికైన ద్వారంపూడి యువ రాజారెడ్డిని పలువురు అభినందించారు..

# వినాయక నిమ్మజ్జన మహోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం సముద్రంన్యూస్ సెప్టెంబర్ 4**

మండలం నల్లగుట్టపల్లె గ్రామం కర్ణపువాండ్లపల్లె లో గురువారం నిర్వహించిన వినాయక నిమ్మజ్జన మహోత్సవంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషం గా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

వినాయక చవితి ఉత్సవాలు, నిమ్మజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన యువతను కోరారు.



# నూతన గృహప్రవేశానికి హాజరైన శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



**జనసముద్రం న్యూస్, తంబళ్లపల్లి (మదనపల్లి), సెప్టెంబర్ 4:-**

తంబళ్లపల్లి నియోజకవర్గం రెడ్డి కోట గ్రామానికి చెందిన పెమ్మిశెట్టి మేకల వారి పల్లి లో వైసీపీ కార్యకర్త మేకల రమణారెడ్డి నిర్మించిన నూతన గృహం ప్రవేశ కార్యక్రమానికి తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మరియు ఇతర వైసీపీ నాయకులు హాజరయ్యారు రమణారెడ్డి మరియు భాను ప్రసాద్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోట గ్రామానికి సంబంధించిన వైసీపీ శ్రేణులు శాసనసభ్యునితో కలవడానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కొందరి సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించి దాదాపు 45 నిమిషాల పాటు అందుబాటులో ఉన్నారు.

# ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న మండిపల్లి.లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**

పట్టణం లోని మదనపల్లి రోడ్డు గ్రీన్ ల్యాండ్ కాలనీ కి చెందిన చీపాటి శ్రీనివాసులు రెడ్డి కుమార్తె ఓణీల ఫంక్షన్ కు ముఖ్య అతిథి గా టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" పాల్గొని ఆ చిన్నారిని నిండు మనసుతో ఆశీర్వదించారు....

ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అరుంధతి కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 4**

నరవకాటిపల్లి, అరుంధతికాలనీలో ప్రతి ఇంటిలో జ్వరాలు, జలుబు, టైఫాయిడ్ జబ్బులతో బాధ పడుతున్నారని, కాలనీలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలనీ ఒంటిమిట్ట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అరుణజ్యోతి ని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహ, ఎస్.సి. సెల్ సభ్యుడు యం. పెద్దసుబ్బయ్య కోరారు. డాక్టర్ పి. అరుణజ్యోతి వెంటనే స్పందించి గురువారం కాలనీలోని ఎంపీపీ స్కూల్ వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు చికిత్సలు చేసి, మందులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. పి. అరుణజ్యోతి, సి హెచ్ ఓ టి. ఆవిలా, ఏఎన్ఎంజి.ఉమాదేవి, 104 సిబ్బంది వి. ఉమా మహేష్, పైలెట్ సుధీర్ రెడ్డి, ఆశవర్కర్లు బి. కమలా, జి. వనిత పాల్గొన్నారు.

వెంటనే స్పందించి వైద్యశిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్. అరుణజ్యోతికి, సిబ్బంది కి అభినందనలుతెలిపారు.

# వేముల మంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు



**జనసముద్రంన్యూస్,మాచర్ల, సెప్టెంబర్ 4:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 10వ వార్డ్ లో టీడీపీ మహిళా నాయకురాలు వేముల మంగమ్మ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ వినాయకుడిని గురువారం నిమజ్జనం చేశారు.

ఈ నిమజ్జనం కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు యొనుముల కేశవరెడ్డి, గురవారెడ్డి మరియు 10వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 4:**

కారు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన గురువారం మదనపల్లి మండలంలో జరిగింది. తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు. మండలంలోని తట్టివారి పల్లికి చెందిన లేట్ జె.జయపాల్ భార్య జే. దేవిక (62), తన ఇంటికి సమీపంలో ఉన్న ఓ వైసిపి నాయకుడు ఇంటికి సొంత పనిపై వెళుతుండగా, అక్కడి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద దేవికను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దేవిక తీవ్రంగా గాయపడింది. బాధితురాలని కుటుంబీకులు వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో, రుయాకు తరలించే లోపే దేవిక మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

# ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగ బుంగ సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతపురం జిల్లా ఉపఅధ్యక్షుడు సుధాకర్,లక్ష్మన్న..



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04 ( పామిడి )**

మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ జన్మదినం సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీయస్ యస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్,జిల్లా యువజన అధ్యక్షుడు లక్ష్మన్న బుంగ సంజయ్ మాదిగ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

# మనం ప్రజలకు మంచే చేసాము- ధైర్యంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనండి





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, (పుంగనూరు, సదుం), సెప్టెంబర్ 4:**

పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు సమావేశంలో మనం ప్రజలకు మంచే చేశాం మీరు ధైర్యంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనండి మీ వెంట నేనుంట అని కార్యకర్తలను ఉద్దేశించి పుంగనూరు శాసన సభ్యులు తంబళ్లపల్లి శాసన సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి ప్రసంగింస్తూ కార్యకర్తలకు మేము తోడుంటానని, ఏ సమయంలో నైనా మీకు అందుబాటులో ఉండి అండగా ఉంటాము అని సభావేదిక గా ధైర్యం చెప్పారు. కార్యకర్తలే పార్టీ కి ప్రాణం అని తెలుపుతూ కార్యకర్తలు పార్టీ కార్యక్రమా ల్లో పాల్గొనికూటమి ప్రభుత్వ ఆగడాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ రాష్ట్ర పరిశీలకులు శ్రీ వజ్ర భాస్కర రెడ్డి గారు, వైస్సార్సీపీ నాయకులు శ్రీ పెద్దిరెడ్డి,సదుంజడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, సదుం మండల కోఆప్షన్ సభ్యులు శ్రీ షేక్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# వ్యక్తి మరణించిన తర్వాత గాని మేలుకొని పోలీసులు





**జనసముద్రం న్యూస్ మదనపల్లి సెప్టెంబర్ 4:-**

మదనపల్లి పుంగనూరు బైపాస్ రోడ్ నిమ్మనపల్లి నాలుగు రోడ్ల కూడలిలో నిన్న వ్యక్తి మరణించిన ఘటన తెలిసిందే.

అయితే ఘటన కు ముందు కూడాలిలో వున్న బారికెట్లు పెయింట్, రాత్రి పూట మెరిసే స్టికర్ లు లేకుండా ఉండేవి అస్తవస్తంగా ఉండేవి. ఈరోజు సాయంత్రం హుటాహుటిన పోలీస్ యంత్రాగం అస్తవస్తం గా వున్న బారికెట్ల ను సరిచేసాను.

సరిచేసిన బారికెటలకు ఇంకా రిఫలెక్టింగ్ స్టికర్స్ వేయలేదు. ఇకనైనా పోలీస్ అధికారులు చొరవ చేసుకుని మదనపల్లి లొ ని అన్ని భారీకెట్లను మరమ్మతులు చేసి వాటికీ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చెయ్యాలి అని స్థానిక ప్రజలు అంటున్నారు.

# ద్వారకాతిరుమల లో ఘనంగా గణనాథుని ఊరేగింపు..



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 4**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల స్థానిక చెరువు వీధి నందు 41 వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారంనాడు స్వామివారి ఊరేగింపు సందర్భంగా స్వామివారిని పురవీధుల్లో భక్తుల దర్శనార్థమై భారీ రథంపై భారీ ఫ్లవర్ అలంకరణలతో ఎంతో సుందరంగ స్వామి వారి అంగరంగ వైభవంగా చిత్ర విచిత్ర వేషధారణలతో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

# దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో దుర్గి నూతన ఎంఆర్ఓ కు ఘన సత్కారం





**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 04:**

ఇటీవల దుర్గి తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.కరుణ్ కుమార్ ను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గిలోని తహశీల్దార్ కార్యాలయం నందు శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘంవ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ

దుర్గికి నూతన తహశీల్దార్ గా

జి.కరుణ్ కుమార్ రావడం సంతోషంగా ఉందని, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్ కరుణ్ కుమార్ కు పూర్తిగా అవగాహన ఉందని దుర్గి మండలంలో ఉన్న భూ సమస్యలు, ఇండ్ల, స్థలాల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని, మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల యొక్క మన్ననలు పొంది ఉన్నత పదవులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి తహశీల్దార్ కరుణ్ కుమార్ కి అభినందనలు తెలియజేశారు. జార్జి మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజున మండలంలోని గ్రామాలలో దళితవాడల్లో పౌరహక్కుల దినోత్సవం జరపాలని, పౌర హక్కుల పై, 1989 ఎస్సీ ఎస్టీ అత్యాచార నియోజకవర్గ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను జీవో నెంబర్ 128 ని సక్రమంగా అమలు చేయాలని కోరారు.

దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరును పెట్టాలని కోరుతూ తహశీల్దార్ కరుణ్ కుమార్ కు దళిత ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పలు దళిత ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా పల్నాడు జిల్లా వినుకొండ మండలంలోని చాట్రగడ్డ పాడులో జన్మించారని ఆయన తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను దేశానికి చాటి చెప్పాడని కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని తన కవిత్వం, రచనల ద్వారా సమాజంలో ఉన్నటువంటి కుల వివక్ష అంటరానితనం నిర్మూలన,సామాజిక చైతన్యంపై తన కవిత్వం ద్వారా ప్రజలను మేల్కొల్పిన మహాకవి గుర్రం జాషువా అని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లాల పేర్లు చేర్పులు మార్పుల్లో భాగంగా పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని కోరుతూ ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ , హోంమంత్రి వంగలపూడి అనిత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరును నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నర్సరావుపేట పార్లమెంటులో ఉన్నటువంటి 7 నియోజకవర్గాల శాసనసభ్యులు ఆమోదం తెలిపి ఎన్డీఏ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గుర్రం జాషువా పేరు పల్నాడు జిల్లాకు పెట్టే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు ,రాష్ట్ర అధ్యక్షులు కుకుమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, పల్నాడు జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ సభ్యులు, దళిత సీనియర్ నాయకుడు వట్టెపు మరియదాసు, తెలుగుదేశం పార్టీ మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్, దళిత సీనియర్ నాయకులు కడియం అన్నారావు, దళిత సీనియర్ నాయకులు నాగెండ్ల కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ద్వారానే గిరిజనాభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నాం .ఫార్మర్ గ్రూప్ 1 ఆఫీసర్. సీధరి రామ్మూర్తి.






**జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 4**

అల్లూరి జిల్లా ఇటీవలే జనసేన పార్టీ పాడేరు ఇంచార్జీ జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్ డా.. గంగులయ్య గారితో కలిసి పార్టీలో చేరికలపై చర్చించడం జరిగిందని సీదరి రామ్మూర్తి గారు తెలిపారు.

మాతో పాటుగా మా అనుచరులతో కలిసి పార్టీలో చేరాలని భావిస్తున్నామని అందుకు ప్రధాన కారణం జనసేన పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలు లక్ష్యాలు గిరిజనాభివృద్ధికిఅత్యంతఆవశ్యకమనినమ్ముతున్నమన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి గా కూడా పని చేస్తున్న విషయం తెలిసిందే అయితే అదే శాఖలో మేము కూడా ఉన్నతమైన హోదాలో పనిచేశాం గ్రామీణాభివృద్ధి పై అతని ఆలోచన అత్యంత నిర్మాణాత్మకమైన విధానం తో కూడుకున్నదని మేము నమ్ముతున్నామన్నారు.

సోదరులు పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ,జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్ డా .. గంగులయ్య గారు తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో విశ్వసనీయతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు ఈ విషయం మమ్మల్ని ఆలోచింపజేసింది పదవుల కోసం పార్టీలు మారే నాయకులను అనేక మందినీ చూస్తూనే వున్నాం కానీ గిరిజనాభివృద్ధికి స్థిరత్వం తో కూడిన ఆలోచన విధానం చేసే నాయకులుగా మేము అతన్ని నమ్ముతున్నమని తెలిపారు అంతే కాకుండా సోదరులు చైర్మన్ డా.. గంగులయ్య గారు మేము ఒకే పాఠశాల పూర్వ విద్యార్థులుగా మా విద్యాభ్యాసం పూర్తిచేశామన్నారు. మేము రాష్ట్రంలో చాలా జిల్లాల్లో పని చేసిన అనుభవం ఉందని మా వంతుగా సస్టైనబుల్ రూరల్ డెవలప్మెంట్ పై పని చేసే క్రమంలో ప్రజలతో మాకున్న సత్సంబంధాలు తో పార్టీ బలోపేతం కోసం కృషి చేయడానికి జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో విస్తృతంగా పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

బలమైన సామాజికవర్గం లో నుంచి వచ్చిన విద్యావంతులుగా ప్రభుత్వ శాఖలలో వివిధ హోదాలలో పని చేసిన ఫార్మర్ గ్రూప్ 1ఆఫీసర్ సీదరి రామ్మూర్తి గారు గిరిజన ప్రజల ఆలోచనలలో ప్రభావితంచేయగలరనినియోజకవర్గ రాజకీయాలలో జనసేన పార్టీ బలమైన పార్టీ గా అవతరించనుందని గిరిజనమేధో వర్గం ఇప్పటికే మాట్లాడుకుంటున్నారు.

చైర్మన్ డా.. గంగులయ్య గారు మాట్లాడుతూ మేమిద్దరు ఒకే పాఠశాలలో చదువుకున్నా పూర్వ విద్యార్థులమని కాలేజి రోజుల్లో మాది ఉద్యమ బాట అయితే సోదరులు సీదరి రామ్మూర్తి గారిది చదువుల బాట అంటూ గతాన్ని గుర్తు చేసుకున్నారు. అతను మాతో కలిసి పని చేయడానికి ముందుకు రావడంపై ఆహ్వానిస్తున్నామని రాజకీయ చైతన్యం పై అతనికున్న అనుభవం తో మేమంతా కలిసి గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి, గిరిజన సంక్షేమనికి కృషి చేస్తామని త్వరలోనే మా అధినేత సమక్షంలో చేరికలు ఉంటుందని ఇందుకు మా పార్టీ క్యాడర్ అంతా కూడా సిద్ధంగా ఉందని తెలిపారు.అలాగే కొంతమంది పంచాయితీ సర్పంచులు,ఎంపీటీసీ, మాజీ ప్రజాప్రతినిధులు గా పనిచేసిన వివిధ పార్టీల నాయకులు,ప్రస్తుతం పదవులలో ఉన్న నాయకులు ఇప్పటికే మాతో సంప్రదించి ఉన్నారని వారందరినీ పార్టీలో చేరికాలపై మా అధినేతతో సర్చించామని అన్నారు.

ఇదే జరిగితే జనసేన పార్టీ గిరిజన ప్రాంతంలో పూర్తి స్థాయి బలోపేతానికి తొలి అడుగు పడినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## మృతిచెందిన టీడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

### మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కట్టమూరి సతీష్ బాబు

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 04:**



పల్నాడుజిల్లా మాచర్ల పట్టణంలో బుధవారం రోజు టిడిపి కార్యకర్త గోపి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కొద్దిరోజుల క్రితమే గోపి తల్లి మృతి చెందడంతో, మూడు రోజుల క్రితమే ఆమె కార్యక్రమం పూర్తిచేసుకున్నారు.

గత 15 రోజుల నుండి తల్లి మరణించిన కారణంతో మనస్థాపం చెంది అనారోగ్యంతో బుధవారం రోజు గోపి మృతి చెందాడు. సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య నాయకుడు కట్టమూరీ సతీష్ బాబు సహాయ సహకారాలతో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలియజేశారు. సదరు పదివేల రూపాయల నగదును మరణించిన వ్యక్తి సోదరునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, షేక్అబ్దుల్‌షరీఫ్,బార్లపూడి మల్లిఖార్జునరావు మరియుజనసేనపార్టీనాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.

**జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 4**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి భీమవరం వాస్తవ్యులుజిఎస్ మణికంఠ రాజు వినీత దేవి దంపతులు 1,16,000 /-రూపాయలు శాశ్వతం అన్నదాన ట్రస్ట్ కి విరాళముగా గురువారం నాడు శ్రీ స్వామి వారి దేవస్థానం ఏ ఈ ఓ నటరాజు కి అందజేశారు.

.అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేకపూజలుజరిపితీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

## ద్వారకాతిరుమల బస్టాండ్ సెంటర్ నందు అఖండ అన్న సమారాధన.



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 4**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల బస్టాండ్ సెంటర్లో నందు గణేష్ నవరాత్రి ఉత్సవాలు అట్టహాసం గా నిర్వహించారు. గురువారం ఉదయం శ్రీ శ్రీనివాస ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు .3000 మంది పైనే భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులు శ్రీ లక్ష్మీ రమణి శ్రీనివాస్ ,ఓం ప్రకాష్ చౌదరి , పాకనాటి శేషుబాబు, మొయ్య శివకుమార్, బొండాడ సత్తిబాబు, తేలు భరత్ , చింతా రాంబాబు మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు భక్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ జన్మదిన వేడుకల్లో ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు చలపతి



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 04( పామిడి)**

మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఎమ్మార్పీఎస్-ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గం సూర్య కన్వెన్షన్ హాలు నందు సంజయ్ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్ శ్యాము మరియు మండపేటశాసనసభ్యులుఎమ్మెల్యే చౌదరి హాజరయ్యారు. అమలాపురం ఎంపీ జి.హరీష బాలయోగి మరియు తెలుగుదేశం పార్టీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆశ మరియు ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు, సంఘాల అధ్యక్షులు13 జిల్లాల ఉమ్మడి అధ్యక్షులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 4**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గురువారం నాడు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్గా ఇటీవలే నియమితులైన కూచింపూడి ఉదయభాస్కర్ కలిసి బొకే అందజేసి ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మేరా సాహెబ్ మైనం సింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మరియు చిన్నారులు ఎదుర్కొంటున్న హింసాత్మక పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం





**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 4**

అల్లూరి జిల్లా చింతపల్లి : మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో, వాసవ్య మహిళా మండలి సహకారంతో, మహిళలు, బాలికలు మరియు చిన్నారులు ఎదుర్కొంటున్న వివిధ రకాల హింసాత్మక సంఘటనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సఖి వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ సంధ్య రాణి గారు, పారామెడికల్ కేస్ వర్కర్ విజయ కుమారి గారు మాట్లాడుతూ – "మహిళలు మరియు చిన్నారులు ఎదుర్కొంటున్న హింసాత్మక పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు.

వాసవ్య మహిళ మండలి ప్రోగ్రాం కో ఆర్డినటర్ సుబ్బారావు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన చిల్డ్ లైన్ నెంబర్ 1098కి తెలిపాలని, చిల్డ్ మ్రరిజ్, పోక్స్ చట్టాల పై అందరూ అవగాహన చేసుకోవలని కోరారు.

**సఖివన్ స్టాప్ సెంటర్ పరిధిలో చూడబడే అంశాలు:**

1. గృహ హింస – శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక వేధింపులు
2. రేప్ / లైంగిక దాడులు
3. లైంగిక వేధింపులు – కుటుంబం, ఉద్యోగ స్థలం లేదా ఇతర చోట్ల
4. ఆసిడ్ దాడులు
5. మహిళల ట్రాఫికింగ్ – బలవంతపు కూలీ, వ్యభిచారం
6. బాలలపై లైంగిక దాడులు
7. బాల్యవివాహాలు (18 ఏళ్ల లోపు బాలికలు / 21 ఏళ్ల లోపు బాలురు)
8. అపహరణలు
9. సైబర్ నేరాలు – ఇంటర్నెట్/ఫోన్ ద్వారా వేధింపులు, అసభ్యకర చిత్రాలు
10. కట్న వేధింపులు / మరణాలు – కట్నం కోసం హింస, ఆత్మహత్య ప్రేరేపణ.

అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ నంబర్లు ఉపయోగించాలని:

181 – మహిళా హెల్ప్ లైన్
100 – పోలీస్ ఎమర్జెన్సీ
112 – నేషనల్ ఎమర్జెన్సీ నంబర్
1098 – చైల్డ్ లైన్
08035251843 – సఖిOSC హెల్ప్‌లైన్

ఈ కార్యక్రమంలో చింతపల్లి పోలీస్ కానిస్టేబుల్ పుణ్యలక్ష్మి గారు, వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుబ్బారావు గారు, కౌన్సిలర్ సంధ్య గారు, కో కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ స్వర్ణ, భారతి, సన్యసమ్మ, చిన్నమి పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో కుక్కల సైర్వ విహారం

**జనసముద్రంన్యూస్,మదనపల్లి(బి. కొత్తకోట ) సెప్టెంబర్4:**



బి కొత్తకోట లో వీధి కుక్కలు స్థానిక ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇవాళ ఒక్కరోజే 22 మందిని పైగా గాయపరిచిన వీధి కుక్కలు. గాయపడ్డ వారంతా బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి క్యూ కడుతునారు.

గత నెల కాలం నుండి 240 మంది కుక్కకాటు బాధితులువచ్చారనితెలిపినప్రభుత్వాసుపత్రి వైద్యులు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు కుక్కల బెడద అధికంగా ఉందని తెలియజేస్తున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న వైనం. బాధితుల సంఖ్య మరింతపెరిగేఅవకాశం ఉందని తెలుపుతున్న పట్టణ ప్రజలు గాయపరిచిన కుక్కల కోసం కట్టెలతో వేట మొదలెట్టినపట్టణప్రజలు. బి. కొత్తకోటనగరపంచాయతీఅధికారులనిర్లక్ష్యంవల్లనే ఇవన్నీ జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు.



# జోహార్ ఉమేష్ చంద్ర IPS ...!!



- ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో నక్సలిజం.. ఫ్యాక్షనిజం.. రౌడీయిజంనికి.. తన పోలీస్ ఇజంని రుచి చూపించిన మగాడు.. "ఈ ఉమేష్ చంద్ర ఐపిఎస్..!!
- ఉమేష్ చంద్ర ఐపీఎస్ ఈ పేరు పోలీస్ వ్యవస్థలోనే ఒక బ్రాండ్..!!
- చట్టానికి.. ధర్మానికి.. న్యాయానికి.. మూడు సింహాలు అయితే, కనిపించే ఈ నాలుగొ సింహమే రా ఈపోలీస్..!! అని నిరూపించిన ఒక హీరో ఈ ఉమేష్ చంద్ర ఐపీఎస్..!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 4**

జనసముద్రం న్యూస్ఎంతో మందికి స్ఫూర్తి ... ఇప్పటి కీ ఆయనే అందరికీ మార్గదర్శకం.. చదలవాడ ఉమేష్ చంద్ర
పోలీస్ వర్గాలలో ఈ పేరు చెబితే చాలు వాళ్ళ రోమాలు నిక్కబొడుస్తాయి .. రక్తం పోటెత్తుతుంది, కానీ ఇప్పటి యువతరానికి పెద్దగా తెలియదు, మహా అయితే హైదరాబాద్ అమీర్ పేట, ఎస్.ఆర్.నగర్ ఏరియాల్లో ఉండేవాళ్ళకి "ఉమేష్ చంద్ర స్టాట్యూ దగ్గర" అని అడ్రస్ లాండ్ మార్క్ గా చెప్పడానికి తెలుసేమో మరి ఎవరీ ఉమేష్ చంద్ర .. నక్షలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజం లాంటి ఇజాలకు తన పోలీసిజం రుచి చూపించిన ఒక్క మగాడు .. దమ్ము, ధైర్యం, నీతి, నిజాయితీ లాంటి పదాలకు ప్రాణం పోస్తే ఆయన రూపం .. మనకు తెలుగు సినిమాలలో చాలా మంది పులులు సింహాలు ఉన్నారు, కానీ నిజజీవితంలో "కడప పులి" అని పేరుగాంచిన పోలీస్ అధికారి ఉమేష్ చంద్ర.. ఆయన అమర మరణం చెంది నేటికి 21 సంవత్సరాలు .. ఆయన కథేంటో చూద్దాం .. ఉమేశ్ చంద్ర మార్చి 19, 1966 న గుంటూరు జిల్లా పెదపూడి గ్రామములో వేణుగోపాల రావు, నయనతార దంపతులకు జన్మించారు. 1991లో IPS కి ఎన్నికై, 1991-92 లో 'జాతీయ పోలీస్ అకాడమీ' లో శిక్షణ పొందారు, మొదట 1992 నుండి 1994 వరకు వరంగల్లులో ASP గా పని చేశారు. వరంగల్లులో పనిచేసిన కాలంలో "జనజాగృతి" అనే ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు, దాని ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వరంగల్లు గ్రామాల్లో పాతుకుపోయిన నక్షలిజాన్ని రూపుమాపడానికి కృషిచేస్తూ మొదటి పోస్టింగుతోనే నక్షల్స్ కు బద్ధవిరోధి అయ్యారు. తరువాత కడప జిల్లాలో ఫాక్షనిజంతో కరుడుగట్టిన పులివెందుల ఏరియాకి గా బదిలీ చేయబడ్డారు, అక్కడ పనిచేసింది కేవలం 4 నెలలు మాత్రమే కానీ తన చర్యలతో అక్కడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. మనం కేవలం సినిమాల్లో చూసే పోలీస్ హీరోయిజాన్ని పులివెందుల్లో చూపించారు, చిన్న చిన్న గుండాల నుండి బడా బడా ఫ్యాక్షనిస్టులకు కంటికి నిద్రలేకుండా చేసారు, అర్ధరాత్రులు, తెల్లవారుజాము ఇలా విశ్రాంతి అనేదే లేకుండా రైడింగులు చేస్తూ దొరికిన వాడిని దొరికినట్లుగా అరెస్టులు చేస్తూ ప్రజలకి ఒక భరోసా కల్పించారు, మామూలుగా సినిమా హీరోల పైన, రాజకీయనాయకుల పైన పాటలు వ్రాస్తారు అలాంటిది పోలీసు అధికారి పై పాటలు వ్రాసారు అదికూడా కేవలం నాలుగు నెలల కొంచెం సమయంలోని ఆయన చేసిన పనికి ఈ ఒక్కటి చాలు ఆయన శాంతిని నెలకొల్పడానికి చేసిన పనులు అక్కడ ప్రజలను ఎంతగా ఆకట్టుకున్నాయో తెలియడానికి.

ఫిబ్రవరి 1995 లో వరంగల్లు 'ప్రత్యేక విధుల అధికారి' గా నియమితులయ్యారు, ఈసారి నక్షలిజం పై విరుచుకుపడ్డారు, వరంగల్లులో తొలిసారిగా ప్రజలు కష్టం వస్తే అన్నలను కాకుండా పోలీసులను కలవడం మొదలుపెట్టారు, ఈమధ్య కాలంలో బాగా వినిపిస్తున్న ఫ్రెండ్లీ పోలీస్ ని అప్పట్లోనే ఆయన ఆచరించి చూపించారు, ప్రజలతో మమేకమై పోలీసులపై సంఘములోగల దురభిప్రాయములు తొలగించారు. ఎంతో మంది నక్సలైట్లను పట్టుకొనుటలో సఫలమయ్యారు. 1995 జూన్ లో పోలీస్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొంది కడప జిల్లాకు తిరిగి వచ్చారు. తరువాత జూన్ 1997 న కరీంనగర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గా బదిలీ అయ్యారు, ఈ రెండు సంవత్సరాలలో ఆయన చేసిన కృషి ప్రజలకు ఎంతో మంచిచేసింది, ఆయన్ని కడప ప్రజలు ఎంతలా అభిమానించారంటే ఆయన బదిలీ ఆపమని ధర్నాలు కూడా చేసారు, ఆయన బదిలీ అయి వెళుతున్న రోజు ప్రజలు ఆయనికి పలికిన వీడ్కోలు అంతకుముందు గానీ, ఆ తరువాత గానీ ఎక్కడా ఏ పోలీసు అధికారికి జరగలేదు, ఉమేశ్ చంద్ర సెప్టెంబరు 4, 1999 న హైదరాబాదు యస్సార్ నగర్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగగా నలుగురు నక్సలైట్లు కాల్పులు జరిపారు. అంగ రక్షకుడు, డ్రైవరు వెంటనే మరణించారు. ఉమేశ్ చంద్ర కారు దిగి నక్సలైట్లను తరిమి వెంటాడారు. ఆయన వద్ద గన్ లేదని గ్రహించిన నక్సలైట్లు ఆగి రెండు సార్లు కాల్పులు జరిపారు. గుండు దెబ్బలు తిని పడిపోయిన ఉమేశ్ చంద్ర వద్దకు వచ్చి సమీపము నుండి కాల్చి పారిపోయారు..

ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా
ఘన నివాళులు అర్పిస్తూ
జోహార్ ఉమేష్ చంద్ర .. జోహార్...

# షైన్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 4:**
మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5 పబ్లిక్ హాలిడే అవడంతో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిపారు. టీచర్స్ డే ని ఉద్దేశించి ఉపాధ్యాయులు, పిల్లలు ప్రసంగాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ డి. పుల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు అందరు పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని, మంచి లక్ష్యాలతో పిల్లలు సమాజంలో అడుగుపెట్టడానికి స్ఫూర్తి ని ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక గొప్ప ఉపాధ్యాయుడు అని, ఆయనని ఆదర్శం గా తీసుకుంటే దేశ భవిషత్తు తీర్చి దిద్దోచ్చు అని అన్నారు. ఉపాధ్యాయులు అందరు పిల్లల భవిషత్తు కు బంగారు బాటలు వేయాలని, దేశ ప్రగతి తరగతి గదిలో నే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ డి.పుల్లయ్య, కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ గణనాథుని వద్ద కుంకుమ పూజ అన్నదానం



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణ కేంద్రంలోని 4వ వార్డు పరిధిలోని వినాయక నగర్ లో 39వ గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని మండపం వద్ద మహిళలు భక్తి, శ్రద్ధలతో కుంకుమ పూజ మరియు అన్నదాన కార్యక్రమం మంటప నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు చిరు కానుకగా ప్లేట్ లను అందించి పలువురిని సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ లు చేపూరి హేమ సత్యనారాయణ, బిజిలి అనిత మరియు మంటప నిర్వాహకులు మేరుగు ఓదెలు, ఆడెపు మహేందర్, ఇప్పనపెల్లి రాజేశం, గుర్రం ఆనంద రెడ్డి, అరుకాల లక్ష్మీనారాయణ, మామిడాల రాజు, కోమకుల శంకరయ్య, తడిగొప్పుల రాజు, అడిగోప్పుల రాములు, కొక్కుల మల్లేశం, మిట్టపెల్లి బుచ్చయ్య, దూస స్వామి కిరణ్, నరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్‌లో మట్టి గణపతి నిమజ్జనం.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం క్లబ్ భవనం ముందర శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిపి గణపతికి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తొట్టిలోనే నిమజ్జనం చేశారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, నేటి ఉదయం ఎడిటర్ బలిజ రాజిరెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పర్యావరణ హితం దృష్ట్యా మట్టి గణపతిని ప్రతిష్ఠించి, అదే విధంగా నిమజ్జనం చేయడం సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు.









నిమజ్జనం అనంతరం మిగిలిన మట్టిని క్లబ్ అధ్యక్షుడు చిలివేరి లక్ష్మీరాజం ప్రెస్ మిత్రులకు పంపిణీ చేశారు. ఆ మట్టిని సభ్యులు తమ తమ ఇళ్లలో తులసిమందిరాల్లో వేసుకున్నారు. ఆ మట్టిని పూజించడం అనేది సాక్షాత్తు గణపతినే పూజించినట్టే అవుతుందని సందర్భంగా పూజారి వివరించారు. ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ చేసిన పర్యావరణహిత ఆవిష్కరణ అందరినీ ఆకట్టుకుంది.











Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram